epaper.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నల్లగొండ

16

ఆదివారం 7 జనవరి 2018




భువిపై విరిసిన రంగుల హరివిల్లు

అట్టహాసంగా 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' ముగ్గుల పోటీ

ప్రథమ బహుమతి పొందిన ముగ్గు

• వివరాలు స్ప్రెడ్, 12లో..





మొదటి బహుమతి విజేత మిర్యాల రూపకు బహుమతి అందజేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

'ఆంధ్రజ్యోతి ఏబీఎన్', టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గులు, టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్'సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించిన పోటీలు అట్టహాసంగా సాగాయి. భారీ సంఖ్యలో మహిళలు, యువతులు తరలివచ్చి రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ డివి.శ్రీనివాసరావు హాజరై ముగ్గులను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.



ముగ్గులను తిలకిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

వ్యవసాయ యాంత్రీకరణ




జాడేదీ..?

- ఉమ్మడి జిల్లాలో విడుదల కాని రూ.14.4 కోట్ల నిధులు
- 2017-18లో పథకం అమలు కాని పరిస్థితి
- ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా స్పష్టత కరువు
- దరఖాస్తులతోనే పడకేసిన పథకం

నల్లగొండ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రైతులకు పెద్దపీట వేస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామనే లక్ష్యంగా కొత్త కొత్త పథకాలు ప్రవేశపెడుతున్న ప్రభుత్వం యాంత్రీకరణకు మాత్రం నిధులు విడుదల చేయక పథకం పడకేస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2016-17 ఏడాది రైతులకు పంపిణీ చేసిన యంత్రాలకే బకాయిలు పెండింగ్‌లో ఉండగా, ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ పూర్తయి, రబీ సీజన్ ముగుస్తున్నా నిధుల జాడ లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం నుంచి రాయితీపై ట్రాక్టర్లు, ఇతర యంత్రాలు, ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు ఎప్పుడు పంపిణీ చేస్తారని వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

• 14లో



• వ్యవసాయ రంగంలో మార్పులు



టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో ఎకరానికి రూ.4వేల పెట్టుబడి పంపిణీ అంశంపై రైతులతో మంత్రులు శనివారం సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

• 7లో

• జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు



జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, అప్పుడే సమాజంలో కుల వివక్ష నశిస్తుందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. శనివారం నాగార్జునసాగర్‌లో తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.

• 7లో

• పాలకులకు మంచిపేరే శాశ్వతం



పరిపాలించే వారికి మంచి పేరే శాశ్వతంగా మిగిలిపోతుందని, దాని కోసమే ప్రభుత్వం కృషిచేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం చండూర్ మండలం గట్టుప్పల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తొలుత గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

• 7లో

• చెర్వుగట్టు జాతర జిల్లా పండుగ



చెర్వుగట్టు జాతర జిల్లా పండుగ లాంటిదని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతమయ్యేలా కృషి చేయాలన్నారు. ఎస్పీ డీవీ.శ్రీనివాసరావుతో కలిసి శనివారం చెర్వుగట్టులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

• 16లో



స్ఫూర్తి



ఖాళీగా కూర్చుంటే ఒకరికి భారం అవ్వడంతో పాటు బుర్రలో పిచ్చి.. పిచ్చి ఆలోచనలు వస్తుంటాయి. వ్యసనాల బాట పట్టిస్తుంటాయి. కష్టపడి పని చేసి ఆ సంపాదనతో బతికితేనే జీవితానికి అందం.. ఆనందం.. పరమార్థం.. కాస్తా..కూస్తో ఆదాయం ఉన్నా సొంతగా బతకడమే మేలు. అదే అందరికీ గౌరవం. వయసు మీద పడుతున్నా లెక్కచేయక సైకిల్ మీద తిరుగుతూ ఈ పెద్దాయన నల్లగొండ పట్టణంలో కనిపించాడు. చిన్నారులకు బెలూన్లు అమ్ముతున్నాడు. ఒకరిపై ఆధార పడకుండా మనలో శక్తి ఉన్నంత వరకు కష్టపడి పనిచేసే తత్వం ఉండాలి. సమరం సాగిస్తూనే ఉండాలి. ఈయన జీవితం అందరికీ ఓ స్ఫూర్తి కావాలి.

స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

పద్యంపై మమకారం
ఆర్థికంగా అంధకారం

నాటక రంగంలో రాణింపు

నంది అందుకున్నా జీవితం దుర్భరం



ఆయన ముస్లిం. అయినా నాటక రంగంలో పలు హిందూ దేవుళ్ల పాత్రలను అవలీలగా పోషిస్తున్నారు. కళాభిమానుల మన్ననలను అందుకున్నారు. సొంత మతంలో అవాంతరాలు ఎదురైనా అన్నిటినీ అధిగమించి నాటక రంగంలో రాణిస్తున్నారు. తన ప్రతిభకు నంది అవార్డు పురస్కారం అందుకున్నారు. అయితే తన కళా తృష్ణకు ఆర్థిక అవరోధాలు ఎదుర్కొంటున్నారు. సొంత ఆస్తులు అమ్ముకుని కళాపోషణ చేస్తున్నారు. కనుమరుగవుతున్న నాటక రంగానికి జీవం పోస్తున్నారు. ఇలాంటి కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తే నాటకరంగానికి ప్రభుత్వం పునరుజ్జీవం కల్పించినట్లవుతుంది.

- పాలకవీడు

పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామానికి చెందిన ముస్తాఫా ముస్లిం. ముస్తాఫాకు ఇద్దరు భార్యలు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. నాటకరంగంపై మక్కువతో దర్జీగా పనిచేస్తూనే వంటల మాస్టర్‌గా పనిచేస్తున్నారు. ముస్తఫా తండ్రి మస్తాన్ సాహెబ్ కూడా నాటకరంగంలో రాణించారు.

దేవుళ్ల పాత్రలో రాణింపు..

పలు హిందూ దేవుళ్ల పాత్రను పోషిస్తూ పద్య నాటక రంగంలో ముస్తఫా రాణిస్తున్నారు. సీతాకల్యాణంలో రాముడు, సత్యహరిశ్చంద్రలో హరిశ్చంద్రుడు, గిరిజా కల్యాణంలో మన్మధుడు, యమాంజనేయ యుద్ధంలో బభ్రువాహనుడు, సతీసావిత్రిలో శరద్యతుడు, రామాంజనేయ యుద్ధంలో ఆంజనేయుడు, శ్రీకృష్ణ రాయబారంలో కృష్ణుడు, అర్జునుడు, మత్యకటికంలో శకారుడు, చింతామణిలో భవానీశంకరుడు, నలదమయంతిలో ఇంద్రుడు, రావణలో ఇంద్రజిత్, ఉషాపరిణయంలో శాచ్చక, జగద్గురు ఆదిశంకరాచార్యలో హస్తమలకుడు, కృష్ణపక్షంలో అత్యుతరాయలు, కల్యాణ మండోదరిలో మారీచుడు, శిలోధారిలో గాబ్రేల్‌దూత వంటి పాత్రలను పోషించి నాటక కళాకారుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

తండ్రి కోసం హరిశ్చంద్రుడి నాటకం..

తండ్రి మస్తాన్ చివరి దశలో ఉన్నప్పుడు ముస్తాఫా కుటుంబం హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించింది తండ్రి మస్తాన్ మొదటి హరిశ్చంద్రుడిగా పాత్రను పోషించగా, రెండవ హరిశ్చంద్రుడిగా ముస్తాఫా, కుమార్తె నన్నీ బేగం కుమారుడు షోహెల్, లోహితుడు పాత్రలో, తమ్ముడు బాలసైదా విశ్వామిత్రుడు పాత్ర పోషించారు. రూ.6వేలు అప్పుచేసి తండ్రికి గుర్తుండిపోయాలా నాటకం వేశారు.

శ్రీవేంకటేశ్వర నాట్య మండలి పేరుతో..

ముస్తఫా తండ్రి మస్తాన్ శ్రీవేంకటేశ్వర నాట్య కళామండలిని స్థాపించారు. ఆ కళా మండలినే ముస్తఫా కొనసాగిస్తున్నారు. ఈ నాట్యమండలి ద్వారా,మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం అధ్యక్షుడు బోయనపల్లి భుజంగరావు, కార్యదర్శి, రచయిత, దర్శకుడు తడకమళ్ల రాంచందర్‌రావుల ప్రోత్సాహంతో ముస్తఫా నాటకరంగంలో ముందుకు సాగుతున్నారు.

ముస్తఫాకు నంది అవార్డు..

నంది నాటకోత్సవం-2005లో ఉత్తమనటుడిగా అవార్డును అందుకున్నా రు. వీటితో పాటు హనుమ అవార్డు, ఏఎన్ఆర్, ఎన్టీఆర్ అవార్డులను అందుకున్నారు.

తిరుపతి వెళితే గుండు చేయించుకుంటా...

చాలా సందర్భాల్లో నాటకాలు వేయడానికి ఛార్జీలు లేక నడిచివెళ్లా. ఇక వేషం వేసుకోను అంటూ భార్యా పిల్లలను పట్టుకుని ఏడ్చిన ఘటనలూ ఉన్నాయి. ఒకసారి నాటకం కోసం పాడి గేదెను, దూడను కూడా అమ్మేశా. టిటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్నో పోటీల్లో పాల్గొని అవార్డులు అందుకున్నా. తిరుపతి వెళితే గండు చేయించుకుని శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుంటాం. తెలుగు మహాసభలలో పద్యనాటకం లేకపోవడంతో బాధించింది. నన్ను కళాకారుడిగానే ఇతరులు ఆదరిస్తున్నారని నా మతస్థులకు చెప్పా. మొదట్లో ఇబ్బంది పెట్టినా ఆ తర్వాత నా జోలికి రాలేదు. నిత్యం నమాజు చేసుకుంటా. కళను నమ్ముకున్న కళాకారులను ప్రభుత్వం గుర్తించి పింఛను ఇవ్వాలి. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలి. ఉపాధి కల్పించాలి. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలి. బస్సుల్లో రాయితీలు కల్పించాలి. కళాకారులు చనిపోతే బీమా వర్తింపచేయాలి. కళాకారులు కుటుంబాలను ఆదుకోవాలి. కళను బతికించేందుకు ప్రజా చైతన్యం వస్తేనే భాషకు పూర్వ వైభవం వస్తుంది.

- ముస్తఫా, పద్య నాటక కళాకారుడు, జాన్‌పహాడ్

కళానాట్య మండలికి ఎన్నో అవార్డులు..

తన కళానాట్య మండలి ద్వారా ముస్తఫా ప్రదర్శించిన నాటకాలకు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ రాష్ట్రాలు ఎన్నో అవార్డులు అందించాయి. త ఇప్పటివరకు 10 నంది అవార్డులు దక్కాయి. తిరుమల తిరుపతి దేవస్థానం 18 సార్లు గరుడ అవార్డులకు ఎంపిక చేసింది. అభినయ సంస్థ 22సార్లు హనుమాన్ అవార్డులను ప్రదానం చేసింది. శ్రీకాళహస్తి నటరాజ అవార్డులు 6, ఒంగోలు కళాపరిషత్ అవార్డులు 10, హైదరాబాద్‌లో అక్కినేని నాగేశ్వరావు అవార్డులు 2. అమెరికన్ సంస్థ అజో, విభో ఆవార్డులు 2,ఇలా ఎన్నో అవార్డులను ముస్తాఫా కళా సంస్థ సాధించింది.



కళా సౌరభం.. నటనా కౌశల్యం

అభినయంలో అయిదు దశాబ్దాల ప్రస్థానం ▸▸ పౌరాణిక పాత్రలకు వన్నె తెస్తున్న కృష్ణారెడ్డి



శ్రీకృష్ణుడి పాత్రలో కృష్ణారెడ్డి

పెదవీడు(మఠంపల్లిరూరల్): మనోవికాసానికి,విజ్ఞాన వినోదాలకు నాటకం పెట్టింది పేరు. తన నటనా కౌశ్యలంతో అర్ధ శతాబ్దానికి పైగా రంగస్థలాన్ని ఉర్రూతలూగిస్తున్న పల్లె జానపద నటుడు పశ్య కృష్ణారెడ్డి. పౌరాణిక పాత్రలకు సజీవ రూపం ఆయన నటనా కౌశల్యం. ఏ పాత్రలోనైనా ప్రేక్షకులను మైమరపించే కృష్ణారెడ్డి అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు. కోలాటంలో శిక్షణ ఇస్తూ ప్రసిద్ధి పొందారు. ఆయన శిక్షణఇచ్చిన కోలాట బృందాల్లో పలు ప్రదర్శనలు పేరు తెచ్చాయి.

కుశుడి పాత్రతో..

పశ్య కృష్ణారెడ్డి స్వస్థలం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు. 1965లో స్వగ్రామంలో ప్రదర్శించిన లవకుశ నాటకంలో కుశుడి పాత్రతో రంగస్థల ప్రవేశం చేశారు. అనాటి నుంచి నేటి వరకు కళామతల్లికి సేవలందిస్తూనే ఉన్నారు. ఐదు దశాబ్ధాల నట ప్రస్థానంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో ముందుకు సాగారు.

నరసింహ స్వామి నాట్యమండలి ద్వారా..

సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన కృష్ణారెడ్డి నాటక రంగంపై మక్కువతో వందకుపైగా పౌరాణిక, సాంఘీక, జానపద నాటకాల్లో నటించారు. ప్రధానంగా బ్రహ్మంగారి నాటకంలో సిద్ధయ్య,శ్రీలక్ష్మీతిరుపతమ్మ నాటకంలో తిరుపతమ్మ, బాలనాగమ్మ నాటకంలో బాలవర్ధిని పాత్రలు మంచి పేరు తెచ్చాయి. కళా రంగంపై ఉన్న మక్కువతో కృష్ణారెడ్డి 1970లో శ్రీలక్ష్మీనరసింహ స్వామి నాట్యకళామండలిని స్థాపించారు. తద్వారా మండలంలోగాక జిల్లా నలుమూలల్లో వందల సంఖ్యలో యువకులను ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దారు. తెలుగు రాష్ట్రాలోని వివిధ జిలాల్లో పౌరాణిక నాటకాలను ప్రదర్శించి నటనా రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు.ప్రముఖులనుంచి ప్రశంసలు, జ్ఞాపికలు అందుకున్నారు.

పలు పాత్రల పోషణ..

కృష్ణారెడ్డి ఇప్పటివరకు 120కిపైగా పౌరాణిక నాటకాల్లో పాత్రలను పోషించారు. రామాంజనేయ యుద్ధంలో రాముడిగా, బాలనాగమ్మలో బాలవర్ధినిగా, గయోపాఖ్యానంలో అర్జునుడిగా, కృష్ణాంజనేయ యుద్ధంలో ఆంజనేయుడిగా,సత్యహరిశ్చంద్రలో కాటిసీను పాత్రలో హరిశ్చంద్రుడిగా, విశ్వమిత్రుడిలో కక్కడుగా పాత్రలు పోషించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు.పలనాటి యుద్ధంలో అలరాజు పాత్రలో అలరించారు. కటకాల రుద్రమ్మ, రాముడరంగడు, బొబ్బిలి, పల్నాడుయుద్ధం, బొబ్బిలి యుద్ధం తదితర సాంఘీక నాటకాల్లో కథనాయకుడి, ప్రతినాయకుడి పాత్రల్లో నటించి తనదైన శైలిలో పేరు సంపాదించుకున్నారు.

కోలాటం శిక్షకుడిగా..

కృష్ణారెడ్డి నాటకాల్లో నటిసూనే 2010 నుంచి యువతీ, యువకులతో పాటు విద్యార్థులకు, చిన్నారులకు కోలాట ప్రదర్శనలో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు 50కోలాట బృందాలకు శిక్షణ ఇచ్చిన కృష్ణారెడ్డి ఏపీ, తెలంగాణలోని హైదరాబాద్‌లోని వెంకటేశ్వరస్వామి, అయ్యప్ప దేవాలయాల వంటి ప్రసిద్ధ క్షేత్రాల్లో తనబృందంతో ప్రదర్శలు ఇచ్చారు.2015 సంవత్సరంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగురామన్న, ఎంపీ కవిత చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ గాయకుడు, రచయిత గోరేటి వెంకన్న, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ మంత్రి గీతారెడ్డి, ఐడీసీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ సాముల శివారెడ్డి, సాగర్ సిమెంట్స్ అధినేత సమ్మిడి వీరారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులచే కృష్ణారెడ్డి పురస్కారాలు అందుకున్నారు. ఈయన ప్రముఖ రంగస్థల నటుడు, తెలంగాణ టైగర్ బిరుదు గ్రహీత, కళామతల్లి ముద్దుబిడ్డ పశ్యగోపిరెడ్డికి కృష్ణారెడ్డి స్వయానా తమ్ముడు.



కోలాట ప్రదర్శనలో పశ్య కృష్ణారెడ్డి

'సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే కఠిన చర్యలు'

చింతపల్లి, జనవరి 6: లబ్ధిదారులు సబ్సిడీ గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గొర్రెల యూనిట్ల క్షేత్రస్థాయి పరిశీలన రాష్ట్ర విజిలెన్స్ టీం అధికారి డాక్టర్ వి. అశోక్‌కుమార్ హెచ్చరించారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో గొర్రెల యూనిట్లను తనిఖీ చేశారు. చింతపల్లి గ్రామంలో తొలి విడతగా 30 యూనిట్లు మంజూరు కాగా వాటిలో 14యూనిట్లు విక్రయాలకు గురయినట్లు గుర్తించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాదవ, గొల్ల, కురుమలకు రాష్ట్రంలో లక్షా73 వేల515 యూనిట్లను మంజూరు చేయగా, అధికంగా నల్లగొండ జిల్లాలోనే రూ.12వేల139 యూనిట్లను పంపిణీ చేశారన్నారు. యాదవ, గొల్ల, కురుమ జాతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సబ్సిడీ గొర్రెలను ఇచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద తొలి విడతగా నల్లగొండ జిల్లాలో గొర్రెల యూనిట్లపై విజిలెన్స్ టీం తనిఖీలు చేస్తుందని పేర్కొన్నారు. గొర్రెల యూనిట్ల లబ్ధిదారులు గొర్రెలను విక్రయిస్తే రూ.93వేల750 సబ్సిడీ రికవరీతోపాటు 5ఏళ్ల జైలు శిక్షను కూడ విధింస్తామని హెచ్చరించారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఆయన వెంట విజిలెన్స్ టీం సభ్యుడు డాక్టర్ యాదగిరి, చింతపల్లి పశువైద్యాధికారి డాక్టర్ జీజేపాల్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



చింతపల్లిలో గొర్రెల యూనిట్లను తనిఖీ చేస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాలె శరణ్యారెడ్డి

ఆడపిల్లే ఇంటికి మహాలక్ష్మి

» స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ అర్గనైజర్ మాలె శరణ్యరెడ్డి

నాగార్జునసాగర్, జనవరి 6: ఆడపిల్లను ఇంటికి మహాలక్ష్మిలాగా చూడాలని జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ రీజినల్ అర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి అన్నారు. శనివారం సాగర్ హిల్‌కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మనఇంటి మహాలక్ష్మి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తండాల్లో ఆడపిల్లను అమ్ముకోవడం దారుణం అన్నారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో చూసుకునేది ఆడపిల్లలేనని తెలిపారు. ఆడపిల్లలను భారంగా భావించకుండ దేవత పుట్టిందని సంతోషించాలని తెలిపారు. భ్రూణహత్యలు ముమ్మటికీ నేరం అని సూచించారు. అనంతరం పీడీ పుష్పలత మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు వెంటనే ముర్రుపాలు తాంగించాలని అన్నారు. రాబోయే కాలంలో ఆడపిల్లలకు మంచి భవిష్యత్ ఉందని ఆడపిల్లలే అన్ని రంగాల్లో ముందుంటారని అన్నారు. అనంతరం శరణ్యారెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో గంధం పద్మావతి, సూపర్‌వేజర్‌లు వెంకాయమ్మ, రజిత, రాధిక, నాగమణి, లక్ష్మీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వనజాత, టీఆర్‌ఎస్ నాయకులు బ్రహ్మారెడ్డి, రమేష్‌జీ, వల్లపురెడ్డి, వీరయ్య, శేఖరాచారీ, మధు పాల్గొన్నారు.

మిస్టర్ తెలంగాణ ఛాంపియన్‌గా రాహుల్



ఛాంపియన్‌షిప్‌ను అందజేస్తున్న సుమన్

భువనగిరి టౌన్, జనవరి 6 : మిస్టర్ తెలంగాణ ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్-2018గా సీ.రాహుల్ నిలిచాడు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్ హనుమాన్ వ్యాయామశాలకు చెందిన రాహుల్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించాడు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, సినీ నటుడు సుమన్, తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.విజయ్‌కుమార్, ఎస్.మోహన్ రావు ఛాంపియన్‌షిప్ బెల్టును రాహుల్‌కు అందించి అభినందించారు. 2017 మిస్టర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 70కిలోల విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించాడు. ప్రస్తుతం 75కిలోల విభాగం పోటీలో రాష్ట్ర ఛాంపియన్‌షిప్ సాధించాడు.

కేటగిరి వారీ విజేతలు...

55కిలోల విభాగంలో.. ఎస్.శ్రీహరి, హైదరాబాద్ (ప్రథమ), ఎండీ.మోయినోద్దీన్, కరీంనగర్ (ద్వితీయ), సయ్యద్ మిరాయజ్, ఆదిలాబాద్ (తృతీయ), 60కిలోల విభాగంలో.. బి.సుధాకర్, ఖమ్మం(ప్రథమ), శ్రీరోహిత్, రంగారెడ్డి (ద్వితీయ), జైపాల్‌సింగ్, నిజామాబాద్ (తృతీయ), 65కిలోల విభాగంలో... సయ్యద్ అఖిల్, వివిధ విభాగాల్లో పలువురు రాణించారు.

ఖైదీల్లో మార్పుకోసం వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ

మిర్యాలగూడ అర్బన్, జనవరి 6: క్షణికావేశంతో చేసిన నేరాలతో జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో మార్పు తీసుకొచ్చేందుకు వారికి అనుభవం ఉన్న వృత్తివిద్యా కోర్సుల్లో తర్ఫీదు ఇచ్చేందుకు జైళ్ల శాఖ చర్యలు చేపట్టిందని ఇన్‌చార్జి ఆర్డీవో పి.గోపాల్ రావు అన్నారు. పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో ఖైదీలు తయారు చేసిన వస్తువిక్రయ కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని చంచల్‌గూడ, చర్లపల్లి, వరంగల్ కేంద్ర కారాగారాలతో పాటు వివిధ జిల్లాల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు స్వయంగా తయారు చేసిన నోట్‌బుక్స్, దుప్పట్లు, రుమాళ్లు, టాయిలెట్, హ్యాండ్‌క్లీనర్లు, బ్రష్‌లు, ఎల్‌ఈడీ బల్బులు తదితర 80రకాల వస్తువులను విక్రయించేందుకు మై నేషన్ అవుట్‌లెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జైళ్లశాఖ ఆధ్వర్యంలో విక్రయిస్తున్న వస్తువులు నాణ్యంగా ఉండడంతో పాటు మల్టీ నేషనల్ కంపెనీ ఉత్పత్తులకు తీసిపోని విధంగా ఉన్నాయన్నారు. ఖైదీలు ఉత్పత్తి చేసిన వస్తువులను వినియోగదారులు కొనుగోలు చేయడంతో పరోక్షంగా వారికి ఆదాయం సమకూరుతుందన్నారు. ఖైదీలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో జైళ్ల శాఖ అమలు చేస్తున్న వస్తువుల ఉత్పత్తి, విక్రయాలను ప్రజలు ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్‌జైల్ సూపరింటెండెంట్ బి.నాగరాజు, సిబ్బంది ఆర్.మణ్యం, డి.భాస్కర్, షాపు యజమాని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వస్తువులు పరిశీలిస్తున్న గోపాల్, పోలీసులు

ఇన్ఫర్మేషన్ పాయింట్



ఐకో కిక్‌బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ

మిర్యాలగూడ అర్బన్, జనవరి 6: ఐకో కిక్‌బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బాణావత్ రామకృష్ణనాయక్‌ను నియమిస్తూ సౌత్ ఇండియా చైర్మన్ సినీహీరో సుమన్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు కిక్‌బాక్సింగ్‌లో రాష్ట్ర. జాతీయస్థాయిలో పోటీపడేలా శిక్షణ ఇచ్చేందుకు కృషిచేస్తానని అన్నారు. తన నియామకాన్ని కృషి చేసిన సుమన్‌చోటాఖాన్ కరాటే అకాడమీ జాతీయ అధ్యక్షుడు మాస్టర్ బూడిద సైదులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్థాయి చాంపియన్‌షిప్ బ్రోచర్ ఆవిష్కరణ



నకిరేకల్, జనవరి 06 : రైజింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే జిల్లా స్థాయి 2వ ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్ బ్రోచర్‌ను శనివారం కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థులకు, తల్లిదండ్రులలకు వివరించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వివరాలకు, పేర్ల నమోదుకు సెల్‌నెంబర్లు 8096264845, 9963139105లను సంప్రదించాలని సంఘం అధ్యక్షుడు నడికుడి హేమంత్ కోరారు. కార్యక్రమంలో రావుల శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల రేవంత్, కొండ రాహుల్, నడికుడి యశ్వంత్, బాలు, శివారెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లివాసికి డాక్టరేట్



మాడ్గులపల్లి, జనవరి 6: మండలంలోని అబంగాపురం గ్రామానికి చెందిన సోమిరెడ్డి శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్.గోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ సాధించారు. ఆయన మిర్యాలగూడలో డిగ్రీ చదివి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్‌ఈ ఫిజిక్స్ పూర్తి చేశారు. భవిష్యత్తులో యూనివర్సిటీలో ప్రొఫెసర్ కావాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టరేట్ సాధించిన సోమిరెడ్డి శ్రవణ్‌కుమార్‌రెడ్డిని పలువురు అభినందించారు.

మునుగోడు



టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేష్

మునుగోడు, జనవరి6: మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన గోసుకొండ వెంకటేష్ టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్రకార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ శనివారం నియామక పత్రం అందజేశారని వెంకటేష్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు. పార్టీ పటిష్టతకు, ఎస్సీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

కృష్టాపురం ఉప ఎన్నికకు జోరుగా ప్రచారం

మునుగోడు రూరల్, జనవరి5: మండలంలోని కిష్టాపురం గ్రామ ఎంపీటీసీ ఉప ఎన్నికలో తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయా పార్టీల నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి టీఆర్‌ఎస్ అభ్యర్థి కదిలె లింగయ్యను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రజలను కలిసి మీఓటు టీఆర్‌ఎస్ అభ్యర్థికి వేసి గెలింపించాలని కోరారు. టీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఉప ఎన్నికలో టీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించి గ్రామాన్ని మరింత అభివృద్ధికి చేసుకోవాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు నర్సింహ, నాయకులు బండారు పురుషోత్తంరెడ్డి, భవనం శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం సత్యం, ఎండీ.రఫిక్, దాడి శ్రీనివాస్‌రెడ్డి, మేడి యాదయ్య, సర్పంచ్ పూల వెంకన్న, ఆకుల వెంకన్న, ఎండీ.షబ్బీర్, పోగుల సుధాకర్, బోయ గాలయ్య, బోయ లక్ష్మయ్య, దేవలోకం పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరికలు

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో వివిధ పార్టీల నుంచి టీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కిష్టాపురం గ్రామంలోని వివిధ పార్టీల నుంచి ఆ గ్రామ సర్పంచ్ ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారిలో వార్డు మెంబరు ఐతరాజు శ్రీను, శంకర్, ఎల్లయ్య, రామస్వామి, బుగ్గయ్య, పెంటయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.



ఇప్పర్తిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ అంజయ్య, బూడిద లింగయ్య

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజలకిచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్‌లు పేర్కొన్నారు. శనివారం మండలలోని కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికకు ఇప్పర్తి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మునుకుంట్ల గోపాల్‌కు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుం దన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తమ అభ్యర్థి గెలుపునకు సహకరిస్తుందన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి మునుకుంట్ల గోపాల్, బొజ్జ మల్లయ్య, ఆవుల శ్రీనివాస్, జగిని లింగారెడ్డి, మద్ది వెంకట్‌రెడ్డి, ఈరటి సైదులు, ఆడెపు అంజయ్య, ఆవుల సైదులు, బాకీ అంజయ్య, బొజ్జ అడవయ్య, పులకరం శ్రీహరి, సూరపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నిక బరిలో అభ్యర్థులు నలుగురు...

మునుగోడు: కిష్టాపురం ఎంపీటీసీ ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. టీఆర్‌ఎస్ అభ్యర్థిగా కదిరె లింగయ్య(కిష్టాపురం), టీడీపీ అభ్యర్థిగా పులకరం భిక్షం(ఇప్పర్తి), బీజేపీ అభ్యర్థిగా బొమ్మకంటి నర్సింహ (కిష్టాపురం), కాంగ్రెస్ అభ్యర్థిగా మునుకుంట్ల గోపాల్‌లు బరిలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ్‌కుమార్ శనివారం తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోటీదార్లకు వారి వారి పార్టీల గుర్తులు కేటాయించామని తెలిపారు. ఈనెల 9వ తేదీ నాటికి ఎన్నికల ప్రచారం పూర్తవుతుందన్నారు. 11న పోలింగ్ జరుగుతుందని, 13న ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సీతాకుమారి పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి..

ప్రొఫెసర్ శ్రీనివాస్‌యాదవ్

మర్రిగూడ, జనవరి 6: తెలంగాణ రాష్ట్రంలో సేచ్ఛా, సమానత్వం, సోదరభావంతో కూడిన బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్‌యాదవ్, సుధాకర్‌లు పిలుపునిచ్చారు. మహనీయులు జ్యోతీరావుపూలే, అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 29న నిజాం కళాశాలలో నిర్వహిస్తున్న సందర్భంగా చేపట్టిన పూలే, అంబేద్కర్ జాతాయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశాన్ని పరిపాలించిన మనువాదులు, పరిపాలిస్తున్న పాలకులు దళిత ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్, రాములు, ఎం.యాదయ్య, రవికుమార్, జీడిమెట్ల రవీందర్ పాల్గొన్నారు.



పూలే, అంబేద్కర్ బస్సు జాతకు స్వాగతం పలుకుతున్న నాయకులు

టీమాస్ గ్రామ కమిటీ ఎన్నిక

మర్రిగూడ, జనవరి 6: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధే లక్ష్యంగా టీమాస్ పోరాటాలు నిర్వహిస్తుందని టీమాస్ ఫోరం మండల కన్వీనర్ ఏర్పుల యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని మేటిచందాపురం గ్రామంలో టీమాస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ చైర్మన్‌గా పగిళ్ల రాములు, కన్వీనర్‌గా మండారి కోటేష్, గిరి పాపయ్య, ఎర్ర శివ ఎన్నికయ్యారు.

గీత కార్మిక సంఘం ఎన్నిక

మునుగోడు, జనవరి6: మునుగోడు మేజరు గ్రామపంచాయతీ గీత కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా కాటం అంజయ్య, ఉపాధ్యక్షుడిగా నకిరేకంటి యాదయ్య, కార్యదర్శిగా నారగోని యాదయ్య, కోశాధికారిగా చిలుముల చిన్న మదారుతోపాటు మరో నలుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

మహాసభలు విజయవంతం చేయాలని ఏబీవీపీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

చండూరు, జనవరి6: జిల్లా కేంద్రంలో ఈనెల 19 నుంచి 21 వరకు చేపడుతున్న ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ బాగ్ కన్వీనర్ పేర్ల గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో విద్యారంగంపై ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడతామని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ర్యా లీలో విద్యార్థి సంఘం నేతలు బిజిలి స్వామి, ఈరకంటి రాజు, స్వామి, శివ, ప్రశాంతి, రాహుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.25, బెండ 40, కాకర 30, బీర 60, ఆలుగడ్డ 20, దొండ 30, వంకాయ 20, గోకరకాయ 60, చిక్కుడు 60, టమాట 10, పచ్చిమిర్చి 30, క్యాబేజీ 10, క్యారెట్ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 75, కీరా 30, మునగ 90

గ్యాస్ సమాచారం

మునుగోడు

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

సంక్షిప్తం



అంబేద్కర్ విగ్రహానికి వినతి

మునుగోడు, జనవరి6: ప్రభుత్వం అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు యాదయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి బుద్ధి ప్రసాధించాలని కోరుతూ శనివారం మునుగోడులోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పందుల భాస్కర్, సాగర్ల లింగస్వామి, అన్వర్, రాజశేఖర్, అశోక్ పాల్గొన్నారు.



నిరుద్యోగ యువతకు ఉపాధి

దేవరకొండ (నాంపల్లి) జనవరి 6: నిరుద్యోగ యువతకు ఉచిత విద్య, ఉపాధి అవకాశం కల్పిస్తున్న ఆసరా ఫౌండేషన్ కమిటీని నాంపల్లి తహసీల్దార్ హుస్సేన్ అభినందించారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత విద్య, ఉపాధి అవకాశం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో గురుపాథం, ఉత్తరయ్య, యాదయ్య, రాములు పాల్గొన్నారు.



134వ రోజుకు భూ నిర్వాసితుల దీక్షలు

మర్రిగూడ, జనవరి6: చర్లగూడెం రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 134వ రోజుకుచేరుకున్నాయి. భూనిర్వాసితులు మాట్లాడుతూ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం పెంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుందన్నారు.

నకిరేకల్

యువత స్వయంకృషితో ఎదగాలి

కట్టంగూరు, జనవరి 6: యువత స్వయంకృషితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూరులోని కల్మెర రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నిధి ట్రేడర్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, సైదులు, నర్సింహా, దానయ్య, యాదయ్య, అంజన్‌కుమార్, గోపాల్ ఉన్నారు.



సంక్షిప్తం

ఉద్దీపన కోర్ కమిటీ సమావేశం నేడు

నకిరేకల్, జనవరి 06: పట్టణంలోని ఎంఎంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11గంటల వరకు ఉద్దీపక నియోజకవర్గ స్థాయి కోర్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో గోలి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం అధ్యక్షతన జరిగే సమావేశంలో ముఖ్యఅతిథులుగా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, డీఈవో చైతన్య జైని, ఎస్ఐఆర్‌డీఈఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ విజయకుమార్, ఎంపీడీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర పాల్గొంటారన్నారు. అనంతరం 11 గంటల నుంచి మధ్యాహ్నభోజనం వండేవారికి, ప్రధానోపాధ్యాయులకు పరిశుభ్రతపై శిక్షణ ఉంటుందని, ప్రతిపాఠశాలకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, మధ్యాహ్న భోజనం వండే వారికి ఆప్రాన్స్, తల టోపీ, చేతి గ్లౌవ్స్ అందిస్తామన్నారు.

ప్లంబర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

నకిరేకల్, జనవరి 06: నకిరేకల్ ప్లంబర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. పట్టణంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా ఆకుల భాస్కర్, అధ్యక్షుడిగా కిన్నెర సైదులు, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాక సైదులు, కోశాధికారిగా పాలడుగు సైదులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు జిల్లా ఉపేందర్, విజయ్‌కుమార్, సైదులు, నర్సింహ, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.

స్నేహితుడి స్మారకార్థం అన్న, వస్త్రదానం

నార్కట్‌పల్లి, జనవరి 6: గుండెపోటుతో మరణించిన తమ స్నేహితుడి స్మారకార్థం అతని స్నేహితులు నార్కట్‌పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమంలో శనివారం అన్న, వస్త్రదానాలు చేశారు. నార్కట్‌పల్లికి చెందిన తడ్కమళ్ల శ్రీధర్ ఇటీవల గుండెపోటుతో అకాలమరణం చెందగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ సత్తయ్య, సర్పంచ్ అచ్చాలుగౌడ్, ముత్తయ్య, మిత్రులు నారాయణ, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాంబాబు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిని కలిసిన శంకర్

శాలిగౌరారం, జనవరి 6: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన బోయిల్ల విద్యాసాగర్‌ను టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంట శంకర్ శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బడుగుల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. నాయకులు జహంగీర్, తదితరులు ఉన్నారు.

రికార్డుల పరిశీలన

కట్టంగూరు, జనవరి 6: కట్టంగూరులోని తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం డీపీవో లాల్‌బహదూర్‌శాస్త్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో చేపట్టిన భూ రికార్డుల నవీకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించి మాట్లాడారు. భూ రికార్డుల శుద్ధీకరణలో ఇంకేమైనా తప్పు ఒప్పులు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశం, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎన్ఎస్‌యూఐ కమిటీ ఎన్నిక

శాలిగౌరారం, జనవరి 6: మండలం పెర్కకొండారం గ్రామ ఎన్ఎస్‌యూఐ కమిటీ ఎన్నిక డీసీసీ ఉపాధ్యక్షుడు నూక సత్తయ్య సమక్షంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా మర్రెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మేకల నవీన్, చర్లపల్లి రాంబాబు, ప్రధానకార్యదర్శిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా క్రాంతికుమార్, కార్యదర్శిగా వంశీకృష్ణ, కోశాధికారిగా శ్రవణ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు.

ప్రారంభానికి సిద్ధం



శాలిగౌరారంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పాఠశాల భవనం

శాలిగౌరారం, జనవరి 6: మండలంలోని పలు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. మండలంలోని శాలిగౌరారం, పెర్కకొండారం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో రాజీవ్ విద్యామిషన్ ఆధ్వర్యంలో భవనాలు నిర్మించారు. ఒక్కో భవనానికి రూ.40 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించారు. ఒక్కో భవన సముదాయంలో తరగతి గదులతో పాటు లైబ్రరీ, ప్రయోగశాల ఉన్నాయి. దీంతో ఆయా పాఠశాలల్లో తరగతి గదుల కొరత తీరుతుందని ఉపాధ్యాయులంటున్నారు. భవనాలు అందుబాటులోకివస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.

'గవర్నర్‌ను తొలగించాలి'

శాలిగౌరారం, జనవరి 6: టీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్న గవర్నర్ నరసింహాన్‌ను వెంటనే తొలగించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన సుధాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింత ధనుంజయ్య అన్నారు. శాలిగౌరారంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో వెంకటయ్య, ఎలిషా, నాగార్జున, లక్ష్మీనారాయణ, సాయిగణేష్, కృష్ణమూర్తి, శివశంకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

నార్కట్‌పల్లి, జనవరి 6: ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు జరిగే సీపీఎం 2వ రాష్ట్ర మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ మండల కమిటీ శనివారం ఇంటింటి ప్రచారం చేసింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జనార్దన్, పెద్దులు, పరమేశ్, శ్రవణ్, మారయ్య, రాములు పాల్గొన్నారు.

పూలే, అంబేడ్కర్ జాతర ప్రచార యాత్రకు స్వాగతం

నకిరేకల్, జనవరి 6: హైద్రాబాద్‌లో ఏప్రిల్ 29న జరిగే పూలే, అంబేడ్కర్ జాతర సందర్భంగా ఈనెల 3న ట్యాంక్ బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన పూలే అంబేడ్కర్ జాతర ప్రచార చైతన్య రథయాత్ర శనివారం నకిరేకల్‌కు చేరుకుంది. తెలంగాణ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్ల కుశలవ ఆధ్వర్యంలో రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సునిల్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.సుధాకర్, ప్రభంజన్, నాగరాజు, సాయి పాల్గొన్నారు.



విగ్రహానికి పూలమాలవేస్తున్న దృశ్యం

'గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి'

శాలిగౌరారం, జనవరి 6: గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని మండలంలోని మనిమద్దె సర్పంచ్ మేడి సరస్వతి కోరారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డు నిర్మించుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంజి హరీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సింహామూర్తి, శిక్షకులు శ్రీనివాసులు, శీలం వెంకన్న, నాయకులు మేడి ఎల్లయ్య, ఎప్ఏ రవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సరస్వతి

'విద్యా సదస్సు జయప్రదం చేయాలి'

నకిరేకల్, జనవరి 06: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్‌లో ఆదివారం జరిగే విద్యా సదస్సును జయప్రదం చేయాలని ట్రస్మా జిల్లా గౌరవాధ్యక్షుడు ఎర్ర శంభులింగారెడ్డి కోరారు. పట్టణంలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో శనివారం విద్యా సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్దఎత్తున విద్యా సదస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి బి.కన్నయ్యగౌడ్, పాఠశాల డైరెక్టర్ శివరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కట్టంగూరు, జనవరి 6: ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేదుకు ఈనెల 7న నల్లగొండలో నిర్వహించే విద్యా సదస్సును జయప్రదం చేయాలని ట్రస్మా జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్ర శంభులింగారెడ్డి కోరారు. కట్టంగూరులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. సమావేశంలో రాములు, బుద్దం నర్సింహ, రవి, రాంబాబు తదితరులు ఉన్నారు.

చెర్వుగట్టులో కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు

చెర్వుగట్టు(నార్కట్‌పల్లి), జనవరి 06: మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈనెలలో జరగనున్న బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని కోరుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఎల్లారెడ్డిగూడం సర్పంచ్ శంకరయ్యగౌడ్, దేవస్థానం మాజీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రజకుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నకిరేకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నకిరేకల్, జనవరి 6: రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు పగిళ్ల వెంకన్న డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం జరిగిన సమావేశంలో 50 ఏళ్ళు నిండిన రజకులకు రూ. వెయ్యి పింఛన్, వృత్తి పనిచేసే వారికి ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు రజిత, శ్రీను, వెంకన్న, నాగయ్య, సైదులు, యాదగిరి, పద్మ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, జనవరి 06: రజకులపై దాడులు పెరిగాయని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు చెర్కు పెద్దులు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా బోధన్‌లో శ్రీనివాస్ అనే రజకుడిని ఓ దేవాలయ చైర్మన్ దుర్భాషలాడడాన్ని ఖండించారు. సమావేశంలో రాములు, ఆమనగంటి నరేశ్, శంకర్‌లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నకిరేకల్, జనవరి 6: క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడతాయని మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో శనివారం 12వ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. నకిరేకల్‌లో కోచ్ ఏర్పాటు కోసం నాయకులు, అధికారుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల మల్లేశ్వరివెంకన్న, సర్పంచ్ రంగమ్మ రాఘవరెడ్డి, మినీ స్టేడియం కమిటీ అధ్యక్షుడు సుందర్, ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, మారం చెన్నకృష్ణారెడ్డి, నోముల గోవిందరాజులు, జానయ్యగౌడ్, వెంకన్న, యల్లస్వామి, విజయ్, వలి, సాకుంట్ల నర్సింహ, కొండ సైదులు, శోభన్‌బాబు, ఉపేందర్, సంతోష్, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

'మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలి'

చిట్యాల, జనవరి6: మంద కృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మంద కృష్ణపై కేసులు ఎత్తివేయాలన్నారు. చంద్రకాంత్, ఇబ్రహీం, ముబీన్, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్


ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న దృశ్యం

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

గుర్రంపోడు, జనవరి 6: సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడ్ల సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయినులను సన్మానించారు. విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

సంక్షిప్తం

సాగర్ సీఐగా వై. రవీందర్



నాగార్జున సాగర్, జనవరి6: సాగర్ నూతన సీఐగా వై రవీందర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

నాగార్జునసాగర్, జనవరి6: సాగర్ హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాల మైదానంలో జీఆర్ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేది నుంచి 17 వ తేదీ వరకు నిర్వహించనున్న నియోజక వర్గ స్థాయి క్రికెట్ పోటీల పోస్టర్‌ను మాలె శరణ్యారెడ్డి శనివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి, వల్లపురెడ్డి, మన్సూర్, కృష్ణ, చాంద్ పాష, శేఖరాచారీ, రమేష్‌జీ, రమేష్‌గౌడ్, చంద్రమౌళీ నాయక్, వినోద్ నాయక్, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.



ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

గుర్రంపోడు, జనవరి 6: ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కొప్పోలు గ్రామ సర్పంచ్ పోల సరోజన అన్నారు. శనివారం మండలంలోని కొప్పోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళ సమత సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో వైద్యం, విద్యా, మౌలిక వసతులు, పారిశుధ్యం తదితర కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్కరం కృష్ణ, పంచాయితీ కార్యదర్శి కావేటి పద్మ, మహిళ సమత సొసైటి సభ్యులు భవాణి, వీఆర్వో వి. యాదగిరి, ఆంగన్‌వాడి టీచర్లు వలికి యాదమ్మ, సింగం నిర్మల, రజని, సునిత, పద్మ, రజిత, ఎఫ్ఎలు పుల్కరం వెంకటేశ్వర్లు, లింగస్వామి, ఆశా వర్కర్లు గుత్త జయమ్మ, దుర్గ, మామిడి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న మరుగుదొడ్ల నిర్మాణాలు


నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించి కలెక్టర్ నుంచి ప్రశంసపత్రం అందుకుంటున్న చింతగూడెం సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి


పూర్తైన మరుగుదొడ్డి నిర్మాణం

గుర్రంపోడు, జనవరి 6: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. మండలంలోని చింతగూడెం, సుల్తాన్‌పురం గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించారు. అధికారులు గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను తనిఖీచేస్తున్నారు. గ్రామీణులకు మరుగుదొడ్ల అవసరాన్ని వివరిస్తూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా చైతన్యవంతుల్ని చేస్తున్నారు. మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో 7వేల 224 కుటుంబాలు ఉండగా అందులో ఇప్పటికి 4 వేల 864 కుటుంబాలకు మరుగుదొడ్డి సౌకర్యం ఉంది. ఇంకా సుమారు 2300ల ఇళ్లకు మరుగుదొడ్డి నిర్మిస్తే పూర్తి స్వచ్ఛమండలాల జాబితాలో చేరుతుంది. స్వచ్ఛ భారత్ అభియాన్, నిర్మల్ భారత్ అభియా న్, ఉపాధిహమీ పథకం, గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం మరుగుదొడ్లు మంజూరు చేసింది. చింతగూడెంలో 288, సుల్తాన్‌పురంలో 246 మరుగుదొడ్లు మంజూరు కాగా నిర్మాణం పూర్తి చేశారు. ఇటీవల చింతగూడెం సర్పంచ్ కలెక్టర్ నుంచి ప్రశంసలు అందుకున్నారు. పిట్టలగూడెంలో 238 మరుగుదొడ్లు మంజూరు చేయగా ఇప్పటికి 210 పూర్తయ్యాయి. ఉట్లపల్లిలో 190 మరుగుదొడ్లు మంజూరు కాగా 160 మరుగుదొడ్లు నిర్మాణం పూర్తయ్యాయి.

వందశాతం మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషి



మండలంలో నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణంపై పాఠశాలల్లో విద్యార్థులతోపాటు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

\- పూలమ్మ, ఎంపీడీవో

మహిళలకు కళ్యాణ లక్ష్మి వరం: తహసీల్దార్

హాలియా, జనవరి 6: పేద మహిళలకు కళ్యాణ లక్ష్మి ఓవరం లాంటిందని అనుముల మండల తహసీల్దార్ కేసీ ప్రమీలా, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో దుబ్బ లక్ష్మమ్మ కుమార్తె పరంజ్యోతికి రూ.75,116 అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వివాహం చేసేందుకు ప్రభుత్వం ఆసరాగా ఉంటుందనే సదుద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ జటావత్ రవినాయక్, సురభి రాంబాబు, కోడి శేఖర్, దుబ్బ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న తహసీల్దార్

'నాచియప్పన్ సిఫారసులను అమలు చేయాలి'

తిరుమలగిరి(సాగర్), జనవరి 6: బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నాచియప్పన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాపోలు పరమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, విద్యా, ఉద్యోగాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21న హైదరాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించే రాష్ట్ర బీసీ ఉద్యోగుల మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మొక్క పరుశురాంగౌడ్, నల్లబోతు వెంకన్న, కొంగరి సత్యనారాయణ, పున్న చంద్రకళ, శెట్టి శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాపోలు పరమేశ్

సీపీఎస్ రద్దుకోసం అయుత ధర్మ దీక్ష



తిరుమలగిరి(సాగర్), జనవరి 6: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆయుత ధర్మ దీక్షను నిర్వహిస్తున్నట్లు టీసీపీఎస్ఈయు జిల్లా ఉపాధ్యక్షుడు మొక్క పరుశురాంగౌడ్ కోరారు. శనివారం తిరుమలగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగులు శాంతియుతంగా దీక్షను చేస్తానన్న ప్రభుత్వం అడ్డుకోవాలని చూడడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొంగరి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు రాపోలు పరమేశ్, సీపీఎస్ సంఘం నాయకులు నల్లబోతుల వెంకన్నయాదవ్, సుహాసీని, మోతీలాల్, నోవా, శ్రీనివాస్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 27,28 తేదీల్లో ఎస్ఎఫ్ఐ మహాసభలు

హాలియా, జనవరి 6: దేవరకొండలో ఈ నెల 27, 28 తేదీల్లో ఎస్ఎఫ్ఐ 42వ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారపు నరేష్ తెలిపారు. శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఈ సభల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యాపరమైన సమస్యల గురించి చర్చించనున్నట్లు భవిష్యత్ ఉద్యమాలపై పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో శంషు, మహేష్, రవి, నరేష్, నాగరాజు, బిహార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు

కిలో రూ. టమాట: రూ.10, వంకాయ: 25, పచ్చిమిర్చి 60, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 25, గోకర 50 ఆలుగడ్డ 30, చామగడ్డ 40 ఉల్లిగడ్డ 60, కీరా 60, క్యారెట్60, బీట్‌రూట్ 60.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ
ఫోన్ నెంబర్: 08680 278999
డిసెంబరు 25వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: ఎంసీఏ
\- హాలియా

'సామాజిక అసమానతలు రూపుమాపేందుకే టీమాస్ ఆవిర్భావం'

డిండి, జనవరి 6: సమాజంలో నెలకొన్న ఆర్థిక, సాంఘీక, సామాజిక అసమానతలను రూపుమాపేందుకే టీమాస్ ఆవిర్భవించిందని ఆసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటిగొర్ల నాగరాజు, జిల్లా నాయకులు కంభాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నిర్వహించిన టీమాస్ ఆవిర్భావ సభలో వారు మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి అంటే సంపన్నులు, అగ్రవర్ణాల అభివృద్ధికాదని దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ ప్రజల అభివృద్ధని వారు పేర్కొన్నారు. అనంతరం టీమాస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా నల్లగంతుల పురుషోత్తం, కన్వీనర్ పేర్ల యాదగిరి, కమిటీ సభ్యులుగా ముత్యాలు, ఎన్.రవిలను ఎన్నుకున్నారు.

దేవరకొండ పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండటౌన్, జనవరి 6: దేవరకొండ పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం 'మన పట్టణం - మనం బాగుచేసుకుందాం' కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో రూ.25 లక్షల వ్యయంతో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీలో పర్యటించి కాలనీవా సుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పందులు సంచరిస్తున్నాయని, రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలు పరిష్కరించాలని నగరపంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. వార్డులలో రూ.50 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం హనుమాన్‌నగర్‌లో మంచినీటి బోరును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, నగరపంచాయతీ చైర్మన్ మంజ్యా నాయక్, వైస్ చైర్మన్ నల్లగాసు జాన్‌యాదవ్, వైస్ ఎంపీపీ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య, కమిషనర్ పూర్ణచందర్‌రావు, కౌన్సిలర్లు వడ్త్య దేవేందర్, పొట్ట సుగుణయ్య, చీదేళ్లగోపి, సైదులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని ఐదో వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం సర్పంచ్ అందుగుల ముత్యాలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పట్టణంలో సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కేసాని లింగారెడ్డి, ఉప సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, బావుండ్ల దుర్గయ్య, చంద ధనంజయ్య, గంధం సురేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్ర

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

డిండి, జనవరి 6: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమణరావు మాట్లాడుతూ హాజరుశాతం ఎక్కువగా ఉండి, చదువులో ప్రతిభ కనబర్చుతున్న ఒక్కో విద్యార్థికి ఆంధ్రబ్యాంకు ఉద్యోగి ఎన్.మారుతి రూ.వెయ్యి చొప్పున అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా అధ్యాపకులు హరిప్రసాద్, మంజూనాయక్, పాండురంగయ్య, ఉషారాణి రూ.500 నగదు అందజేసినట్లు తెలిపారు. ప్రోత్సాహక బహుమతులు పొందిన వారిలో విద్యార్థులు నిర్మల, సుశ్మిత, కల్పన, మౌనిక, మాధవి, సరస్వతి, అనిల్, అల్తాఫ్ పొందారు. కార్యక్రమంలో ముడి శేఖర్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను మహాలక్ష్మిలా చూసుకోవాలి: సీడీపీవో



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో సక్కుబాయి

కొండమల్లేపల్లి, జనవరి 6: ఆడపిల్లలను మహాలక్ష్మిలా చూసుకోవాలని దేవరకొండ సీడీపీవో సక్కుబాయి అన్నారు. శనివారం మండల పరిధి గుమ్మడవెల్లి గ్రామంలో శిశు సంక్షేమ ఆధ్వర్యంలో 'మా ఇంటి మహాలక్ష్మీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ గ్రామాలు, తండాల్లో ఆడ పిల్లలను విక్రయించినా, భ్రూణ హత్యలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయకూడదని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పండ్లు, పాలు, గుడ్డు వంటి పౌష్టికాహారం అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిరాల రాము, సూపర్‌వైజర్ చిట్టెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్ అరుంధతి పాల్గొన్నారు.



కూరగాయల ధరలు

టమాట కిలో రూ.10, ఆలుగడ్డ50, పచ్చిమిర్చి100, బెండకాయ60, కాకరకాయ60, దొండకాయ50, క్యాబేజీ 45, దోసకాయ60, క్యారెట్70, బీరకాయ50, చిక్కుడు50, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయ్)
శ్రీవెంకటేశ్వర - 2 కంట్రీస్

గ్యాస్ సమాచారం

ఈనెల 1 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంలో సోమవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

'షిటీంలతో మహిళలకు భరోసా'



కరపత్రాలు అందజేస్తున్న ఎస్ఐ బాలస్వామి

దేవరకొండ టౌన్, జనవరి 6: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వేధింపులకు గురికాకుండా షీటీంలు వారికి భరోసా కల్పిస్తున్నాయని ఎస్ఐ మాకం బాలస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్వీఆర్ పాఠశాలలో షీటీం, దామినీలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బస్టాండ్, షాపింగ్ కాంప్లెక్సులు, పాఠశాలల వద్ద పోకిరీలు వేధింపులకు గురిచేస్తే నేరుగా గాని, ఫోన్ నెం: 9963393970కు కాల్‌చేసి షీటీం సభ్యులకు తెలియచేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బెండల్‌రావు చెరువును సందర్శించిన బీజేపీ బృందం

కొండమల్లేపల్లి, జనవరి 6: మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీలోని బెండల్‌రావు చెరువును శనివారం బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెజవాడ శేఖర్ మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన బెండల్‌రావు చెరువు నేటికీ మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపడుతున్నామని తెలిపినప్పటికీ బెండల్‌రావు చెరువు మాత్రం అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా చెరువుకు మరమ్మతులు చేపడితే దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాల్లో వ్యవసాయ రంగానికి సాగునీరందుతుందని ఆయన పేర్కొన్నారు. సందర్శించిన వారిలో ఎస్టీమోర్చ నాయకులు నేనావత్ లక్ష్మణ్‌నాయక్, గోగికార్ ప్రవన్‌కుమార్, మండల అధ్యక్షుడు వరికుప్పల వెంకటయ్య, కార్యదర్శి జంగిటి మల్లేష్‌యాదవ్, సాయి, వెంకటేష్, శివగౌడ్, యాదయ్య, జంగయ్య, మధుకర్‌రెడ్డి, సీతయ్య తదితరులు ఉన్నారు.



బెండల్‌రావు చెరువును పరిశీలిస్తున్న నాయకులు

సంక్షిప్తం



మరుగుదొడ్ల చెక్కుల పంపిణీ

చింతపల్లి, జనవరి 6: మండల కేంద్రంలో వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు శనివారం ఎంపీడీవో ఆర్. మమతబాయి, సర్పంచ్ నట్వ అంజనమ్మలు చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్నందున ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కాసారపు శ్వేత శ్రీనివాస్, ఎలిమినేటి అలివేలు నర్సింహ, ఎండి.రియాజ్‌పాషా, ఎల్లంకి రవి, వీవోఏ మేఘమాల తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

చందంపేట, జనవరి 6: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో శనివారం ఎంఈవో ఈ.సామ్యానాయక్ పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ధర్మా నాయక్, బి.జోసెఫ్ చౌదరి, విజయ్‌కుమార్, నర్సింహరావు, లోక్యానాయక్, ఐజాక్, శ్రీనునాయక్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



గాలికుంటు టీకాలు

దేవరకొండ, జనవరి 6: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేస్తున్నట్లు మండల పశువైద్యాధికారిణి సీహెచ్ శ్రావణి అన్నారు. శనివారం మండలంలోని తూర్పుపల్లిలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు, గేదెలకు టీకాలు వేశారు. గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి గుమ్మడవెల్లి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కనగల్, జనవరి 6: మండలంలోని తుర్కపల్లి గ్రామంలో గ్రామజ్యోతి కమిటీలకు శనివారం ఒక రోజు శిక్షణ తరగతులను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. పథకాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నగదు రహిత లావాదేవీలు, స్వచ్ఛభారత్, నీటి సంరక్షణను చేపట్టి అభివృద్ధి సాధించాలని టీవోటీ వల్కి వెంకన్న కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోని ఎల్లమ్మ, కార్యదర్శి చిట్టయ్య, వీఆర్వో హనుమయ్య, గోని రామారావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం : ఎంపీపీ

తిప్పర్తి, జనవరి 6: తిప్పర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎంపీపీ పాశం రాంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఎంపీల సహకారంతో నియోజకవర్గంలోని మండలానికి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి ప నులు చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడానికి అధికారులు పూర్తిగా సహకరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 24 గంటల విద్యుత్ సరఫరాపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొంతమంది ఎంపీటీసీలు స్వలాభం కోసం కాంట్రాక్టర్లుగా మారి ప్రజాసేవను మరిచిపోయి సమావేశాలకు హాజరు కావటం లేదని ఆయన ఆరోపించారు. సర్వసభ్య సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అంతకుముందు జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన హరితహారం, మరుగు దొడ్లు, ఇంకుడు గుంతల బిల్లులు రావటం లేదని అన్నారు. హరితహారం పథకంలో భాగంగా నాటిన మొక్కలు పూర్తిగా ఎండిపోయాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇలానే పని చేస్తే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. అంతకుముందు అధికారులు శాఖల వారీగా నివేదికలు సమర్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాంరెడ్డి, సగానికి ఎక్కువగా ఖాళీగా ఉన్న కుర్చీలు

హాజరుకాని మెజారిటీ ఎంపీటీసీలు..

మండలంలోని 13మంది ఎంపీటీసీలను ఈ సమావేశానికి ఎంపీపీతో కలిసి కేవలం ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు చెందిన మిగతా 8 మంది ఎంపీటీసీలు సమావేశానికి హాజరుకాలేదు. దీనిపై పలువురు ఎంపీటీసీల వివరణ కోరగా ఈ ప్రభుత్వంలో ఎంపీటీసీలకు విలువ లేదని, అభివృద్ధికి నిధులు కేటాయించలేదని అన్నారు. అంతేకాకుండా 21 మంది సర్పంచులకు కేవలం నలుగురు మాత్రమే హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర మూర్తి, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, ఏఈలు నాగయ్య, ఎజాజ్ అహ్మద్, గంగాభవాని, ఏవో అమరేందర్‌గౌడ్, ఎంఈవో అరుణశ్రీ, సర్పంచ్ మోష, వెంకన్న, భద్రయ్య పాల్గొన్నారు.

జీచెన్నారంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

కనగల్, జనవరి 6: ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా నల్లగొండ కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులు మండలంలోని జీచెన్నారం గ్రామంలో శనివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధుల వెంట ఉన్న కంపచెట్లను తొలగించారు. రోడ్డు వెంట ఉన్న గోతులను మట్టితో పూడ్చి చదును చేశారు. పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వివిధ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో వారంరోజుల పాటు శిబిరాన్ని కొనసాగిస్తామని ప్రోగ్రాం ఆఫీసర్లు సురేశ్, వ్యాస్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నరేష్‌రెడ్డి, సాయి, శ్రీధర్, పృథ్వీ, మధు, మల్లేష్, నవీన్, సైదులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యా సదస్సు

నల్లగొండవిద్య, జనవరి 6: ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా సదస్సు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని మమత హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రస్మా ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు ప్రైవేటు ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సంఘం ప్రచార కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, నర్సింహయాదవ్, భిక్షమయ్య, అజీజ్ షరీఫ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బత్తాయి మార్కెట్‌ను పరిశీలించిన భూపాల్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బీసీలో నిర్మిస్తున్న బత్తాయి మార్కెట్ పనులను టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో మార్కెట్‌ను మంత్రులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. బత్తాయి రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని, దళారుల బెడద లేకుండా రైతులకు అందుబాటులో మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్బగోని రమేష్, సుంకరి మల్లేశ్‌గౌడ్, అశోక్, ప్రదీప్ నాయక్, పిల్లి రామరాజు, యుగేందర్ రెడ్డి, కరీంపాషా, బకరం వెంకన్న, పుట్ట జనార్దన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హనీఫ్, సలీం, ఐతగోని యాదయ్య, మార్కెటింగ్ ఏడీఎం అలీం మార్కెటింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో కంచర్ల

టీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక...

కనగల్/నల్లగొండరూరల్: మండలంలోని చర్లగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్మాంనగర్ గ్రామంలో పలువురు యువకులు శనివారం టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూపాల్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వారికి భూపాల్‌రెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీఆర్ఎస్ చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరీంపాషా, నాయకులు ఐతగోని యాదయ్యగౌడ్, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, బోయపల్లి జానయ్య, నర్సింహ, శ్రీను, శివ, వెంకన్న, అనిల్ పాల్గొన్నారు.

16 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

నల్లగొండకల్చరల్, జనవరి 6: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీఎస్సీ మొదటి సంవత్సరం సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 13 అధ్యయన కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా యూనివర్సిటీ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ధర్మానాయక్ తెలిపారు.

రథయాత్రకు స్వాగతం పలికిన టీబీసీ నాయకులు



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రామగిరి, జనవరి 6: నిజాం కళాశాలలో ఏప్రిల్ 29వ తేదీన జరిగే పూలే, అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని కోరుతూ ఈ నెల 3వ తేదీన హైదరాబాద్ నుంచి ప్రారంభమైన రథయాత్ర శనివారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ రథయాత్రకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శిరసనవాడ నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి రోజున ప్రారంభమైన చైతన్య రథయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, నాయకులు సుధాకర్, ప్రద్యుమ్న, శ్రీరాములు, జనార్దన్, ఉదయ్‌కృష్ణ, లింగయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

నల్లగొండవిద్య, జనవరి 6: మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేస్తామనుకోవడం అవివేకమన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుల మోహన్, బొజ్జ దేవయ్య, దుబ్బ సత్యనారాయణ, గణేష్, బీపంగి అనిల్, ఇరిగి శ్రీశైలం, బొజ్జ నర్సింహ, తిరుమలేష్, కోటేశ్, గిరిబాబు, బిక్షం పాల్గొన్నారు.

గౌడ కులస్థుల అభివృద్ధి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నల్లగొండ విద్య, జనవరి 6: జిల్లాలోని గౌడ కులస్థుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కునూరి నారాయణగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో నాంపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని గానుగుపల్లి గ్రామానికి చెందిన కారింగు వెంకటేశ్వర్లుకు నియామకపత్రం అందజేసి మాట్లాడారు. జిల్లాలో సింహభాగం ఉన్న గౌడ కులస్తులు రాజకీయంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారని, ఆ కులస్థులంతా రాజకీయ, ఆర్థికంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగి మారయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాశయ్య, కోశాధికారి ఎరుకల సత్యయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దానాల్లో గొప్పదానం నేత్రదానం

నల్లగొండ రూరల్, జనవరి 6: దానాల్లో కెల్లా నేత్రదానం ఎంతో గొప్పదని ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ ఏపీహెచ్ పుల్లారావు అన్నారు. యూకో బ్యాంకు సంస్థ ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం నల్లగొండ యూకో బ్యాంకు బ్రాంచి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఎస్ఎం మహారాణా, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌నాయక్, కర్నుటు రవి, రమేష్, గోల్డ్ అప్రైజర్ రాచకొండ గిరి, సిబ్బంది శంకరయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

నీటి సమాచారం

ఉదయం : హైదరాబాద్ రోడ్, సూర్య నగర్ కాలనీ, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, విద్యుత్ కాలనీ, వీటీకాలనీ, ఎన్జీఆర్‌కాలనీ, మాన్యం చల్క, హైదర్‌ఖాన్‌గూడ, ఆనంద్ నగర్, మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రి నగర్, కనకదుర్గ కాలనీ, నీలగిరి కాలనీ, రెడ్డి కాలనీ, రాక్ హిల్స్ కాలనీ.

సాయంత్రం : రామగిరి, బోయవాడ, విద్యుత్ నగర్, ఆండాళ్ వీధి, శ్రీనివాస కాలనీ, గొల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాంనగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్ బాగ్, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

బీరకాయ-40, వంకాయ-40, పొట్లకాయ-60, టమాటా-10, ఆలుగడ్డ-30, దోసకాయ-30, సొరకాయ-10, బెండకాయ-40, దొండకాయ-30, కాకరకాయ-40, క్యాప్సికం-40, గోకరకాయ-40, క్యారెట్-60, క్యాబేజీ-50, బీట్‌రూట్-60, బీన్స్-60, పచ్చిమిర్చి-20, ఉల్లిగడ్డ-50

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్ లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - హలో
వెంకటేశ్వర - మాతంగి
వీపీఎన్ - ఒక్క క్షణం
నటరాజ్- ఎంసీఏ

- రామగిరి

దామరచర్ల, జనవరి 6: మండలంలోని కొండ్రపోలు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల వంటకాలను ప్రదర్శించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమావత్ బీమ్లానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ఇంటర్వ్యూ

సేంద్రియ ఎరువులు వాడాలి

- గోదం అర్చన, వ్యవసాయాధికారి

ఆంధ్రజ్యోతి: రబీ సీజన్‌కు రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయా.?

ఏవో: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ ఇచ్చి ఎరువులు పొందవచ్చు.

ఆంధ్రజ్యోతి: వరిలో జింక్ లోప లక్షణాలు ఎలా గుర్తించాలి.? నివారణ చర్యలేంటి.?

ఏవో: వరిలో ముదురాకు చివర్ల మధ్య ఇరువైపులా తుప్పు, ఇటుకరంగు మచ్చలు కనిపిస్తాయి. నివారణకు లీటర్ నీటిలో రెండు గ్రాములు జింక్ సల్ఫేట్ కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

ఆంధ్రజ్యోతి: రబీ సీజన్‌లో వరిలో ఎలాంటి వ్యాధులు వస్తాయి.?

ఏవో: అగ్గితెగులు వచ్చే అవ కాశముంది. ఆకులపై ఇటుకరంగు మచ్చలు కనిపిస్తాయి. నివారణకు ఎకరాకు 120 గ్రాములు ట్రైసైక్లోజోరా లేదా 300 మి.లీ.ఐసోవితయానిల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి

ఆంధ్రజ్యోతి: రైతులు రబీ సీజన్‌లో ఏఏ పంటలకు బీమా చేసుకోవచ్చు.?

ఏవో: బ్యాంకు నుంచి రుణం పొందని రైతులు డిసెంబరు 31 వరకు వరి, వేరుశెనగ పంటలకు బీమా చేసుకోవచ్చు. వరికి ఎకరాకు రూ. 435, వేరుశెనగ ఎకరాకు రూ. 300 ప్రీమియం ధర చెల్లించాల్సి ఉంటుంది.

● మాడ్గులపల్లి

కూరగాయల ధరలు

కిలోకు రూ.: టమాట 8, వంకాయ 20, పచ్చిమిర్చి 30, బెండ 28, దొండ 30, దోసకాయ24, బీర 40, గోకర 34,ఆలుగడ్డ20, చామగడ్డ 50,ఉల్లిగడ్డ42, కీర40, క్యారెట్60, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.480
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ - ఒక్క క్షణం
శ్రీనివాస - హలో
వెంకటేశ్వర - ఎంసీఏ

● మిర్యాలగూడ టౌన్

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

» రక్షణ కంచెలు లేక మృత్యువాత పడుతున్న మూగజీవాలు » నష్టపోతున్న అన్నదాతలు



ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మాడ్గులపల్లి, జనవరి 6: ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు లేకపోవడంతో విద్యుదాఘాతంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని బొమ్మకల్లు, కల్వలపాలెం, భీమనపల్లి, ఆగమోత్కూర్, చిరుమర్తి, గుర్రప్పగూడెం, ఇందుగుల, దాచారం, తోపుచర్ల గ్రామాల శివార్లలో ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలను నిర్మించలేదు. ఇటీవల మండలంలోని కల్వలపాలెం, పాములపహాడ్, పోరెడ్డిగూడెం గ్రామాల్లో పశువులు మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి, మండలంలోని అన్ని గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శిథిలావస్థలో విద్యుత్ స్తంభాలు

మండలంలోని పలుగ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయి. కుక్కడం, చిరుమర్తి గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి ప్రమాదకరంగా మారాయని రైతులు వాపోతున్నారు. అధికారులు విద్యుత్ స్తంభాలను పరిశీలించి శిథిలావస్థకు చేరిన వాటిని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు అధికారులు రక్షణ కవచాలను ఏర్పాటు చేయకపోవడంతో పాడి పశువులు, రైతులు విద్యుత్‌ఘాతానికి గురవుతున్నారు. అధికారులు మండలంలోని రక్షణ కవచాలు లేని ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి రక్షణ కవచాలను ఏర్పాటు చేసేలా ప్రణాళికను రూపొందించాలి.

- వెంకటేష్, రైతు, కల్వేలపాలెం

నవీకరణ వివరాలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి: ఇన్‌చార్జి ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

మిర్యాలగూడ, జనవరి 6: భూ నవీకరణ వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఇంచార్జి ఆర్డీవో గోపాల్‌రావు సిబ్బందికి సూచించారు. శనివారం కార్యాలయంలో నిర్వహించిన డివిజన్‌స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెలలో ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రూ. 4వేల ఆర్థిక ప్రోత్సాహాన్ని జమ చేయనున్న నేపథ్యంలో రైతుల వివరాలతో కూడిన 1-బీ ఫారం వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల 20లోగా పూర్తిచేసేందుకు మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డీఏవో రఘునాథ్, తహసీల్దార్లు మాలి కృష్ణారెడ్డి, గణేష్, దేశ్యానాయక్, డీటీ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'సమాచారహక్కు చట్టం రాష్ట్రకమిషన్ ఏర్పాటు చేయాలి'



నూతన కార్యవర్గ కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ టౌన్, జనవరి 6: సమాచారహక్కు చట్టంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు రాష్ట్రస్థాయిలో కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సమాచార హక్కుచట్టం సలహా, సహాయ రక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ రుషికేశ్వర్‌రాజు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం జరిగిన నియోజక వర్గస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహచట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రజరుగుతోందన్నారు. ప్రభుత్వ శాఖలు సమాచార హక్కుచట్టాన్ని సమర్థవంతంగా అమలుచేసి ప్రజలు అడిగిన సమాచారాన్ని సకాలంలో అందజేయాలన్నారు. చట్టం అమల్లోకి వచ్చి పన్నెండేళ్లు పూర్తయినా పూర్తిస్థాయిలో చట్టం లక్ష్యం నేరవేరడం లేదన్నారు. అనంతరం సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శిగా షేక్ రెహ్మాన్, బేసం ప్రభుదాస్ యాదవ్‌ల నియామకం జరిగింది. కార్యక్రమంలో సుంకు శ్రీనివాస్, రాఘవులు, శివాజి, సుదీర్, సుంకు శ్రీనివాస్, కాట్ర రామయ్య, షకీల్, అబ్దుల్‌ఘని, రవి, మీరా, అజీజ్, నాగేశ్వరరావు, నూనె సోమయ్య, అశోక్, రవూఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి వర్ధంతి సభ నేడు

మిర్యాలగూడ టౌన్, జనవరి 6: సీనియర్ జర్నలిస్టు, దివంగత నేత అద్దంకి నాగేశ్వరరావు వర్ధంతి సభను పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో ఆదివారం నిర్వహించనున్నట్లు ప్రెస్‌క్లబ్ పట్టణ అధ్యక్షుడు ఎండి. అస్లాం శనివారం తెలిపారు. ఆయన వెంట సీనియర్ జర్నలిస్టు ఎండి. ఖాజా హమీదుద్దీన్, మల్లె నాగిరెడ్డి, అయూబ్‌ఖాన్ తదితరులున్నారు.

సీపీఐ పట్టణ కమిటీ సభ్యుడు, పార్టీ శాఖ కార్యదర్శిగా పనిచేసి అకాలంగా మృతి చెందిన ఇస్లాంపురకు చెందిన అలీ మహ్మద్ సాబేర్ సంతాపసభ ఇస్లాంపురలో ఆదివారం నిర్వహించనున్నట్లు పట్టణ కార్యదర్శి నూకల జగదీష్‌చంద్ర శనివారం తెలిపారు. చేశార ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు.

సంక్షిప్తం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దాతల సేవలు అభినందనీయం

మిర్యాలగూడ టౌన్, జనవరి 6: దాతల సేవలు అభినందనీయమని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు హన్యానాయక్ అన్నారు. పట్టణానికి చెందిన సంపత్‌కుమార్, విద్య దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా శనివారం యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. సమాజంలో ఆపన్నహస్తం కోసం ఎదురు చూసే వారికి సహాయం చేయాలన్నారు. అనంతరం ఆశ్రమ విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జనార్ధన్, ప్రవీణ్, అనీల్‌కుమార్, సైదులు, ఆనయ్య, ఇమానియేల్, రమాభాయి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

సాగునీరు కొనసాగించాలని తీర్మానం

మిర్యాలగూడ రూరల్, జనవరి 6: సాగర్ ఎడమకాల్వ పరిధిలో సంక్రాంతి వరకు సాగర్ నీరు కొనసాగించాలని మండల సర్వసభ్య సమావేశంలో శనివారం ఎంపీపీ జానయ్య ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఆయకట్టు పరిధిలో వరినాట్లు పూర్తి కాలేదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సాగునీరు కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు కోరారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటరెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం నేడు

మిర్యాలగూడ టౌన్, జనవరి 6: సీనియర్ జర్నలిస్టు, దివంగత నేత అద్దంకి నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు న్యూమూన్ పాఠశాల డైరెక్టర్ అద్ధంకి పద్మనాగేశ్వరరావు శనివారంతెలిపారు. ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించే అద్ధంకి వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు.

నేరాలు

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

చింతపల్లి, జనవరి 6: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని వీటీనగర్‌లో జరిగింది. ఎస్‌ఐ ఎం. నాగభూషన్ రావు తెలిపిన వివరాల ప్రకారం... వీటీనగర్ గ్రామానికి చెందిన రాపోలు నర్సింహ (25) అదే గ్రామానికి చెందిన పసుపుల రాములమ్మ భీమయ్యల కుమార్తె వసంతతో 2015వ సంవత్సరంలో వివాహం అయింది. వీరికి కుమారుడు ఉన్నాడు. ఇటీవల భార్య, భర్తల మధ్య తరచుగా గొడవలు అవుతుండడంతో వసంత తల్లిగారింటికి వెళ్లింది. గత నెల 31న నర్సింహ అత్తగారింటికి వెళ్లి అత్తమామలతో గొడవ పడ్డాడు. దీంతో మనస్తాపానికి గురైన నర్సింహ అదే రోజు రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు హైద్రాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శని వారం మృతి చెందాడు. మృతుడి తండ్రి లింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వాట్సాప్ మెసేజ్‌పై పోలీసుల ఆరా..

» వైరల్‌గా మారిన బ్యాంకు కుంభకోణం

మిర్యాలగూడ అర్బన్, జనవరి 6: పట్టణంలోని ఏపీజీవీబీలో జరిగిన కుంభకోణంపై విచారణ చేపట్టిన పోలీసులు ఈ నెల 3న బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్‌తో పాటు ముగ్గురు సమభావన సంఘాల ప్రతినిధులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన విషయం పాఠకులకు విధితమే. అయితే ఈ కుంభకోణంలో కొందరు పాత్రికేయులకు ప్రమేయం ఉందని పేర్కొంటూ శనివారం వాట్సాప్ గ్రూపుల్లో ఓ మెసేజ్ పోస్టు చేయబడింది. బ్యాంకు కుంభకోణంలో ప్రమేయం ఉన్న నిందితులను బెదిరించి కొందరు రిపోర్టర్లు డబ్బులు వసూలు చేశారని, బ్యాంకు స్కాంలో విలేకరులకు సంబంధం ఉందని డీఎస్పీ వెల్లడించినట్లుగా మెసేజ్ పోస్టు చేయబడింది. పేర్లు బయటకు రాకుండా స్థానిక ఎమ్మెల్యేతో రిపోర్టర్లు పైరవీ చేస్తున్నట్లు పోస్టు చేయబడ్డ వాట్సాప్ మెసేజ్‌ను డీఎస్పీ పి. శ్రీనివాస్ తీవ్రంగా పరిగణించారు. ఈ విషయమై ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని చేరవేసి దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అన్నారు. వైరల్‌గా మారిన వాట్సాప్ మెసేజ్‌ను తొలుత పోస్టు చేసిన వ్యక్తిని గుర్తించేందుకు టెక్నికల్ టీం ఆదేశించినట్లు పేర్కొన్నారు.

కస్టడీకి ఇవ్వాలని పిటీషన్..

ఏపీజీవీబీ కుంభకోణంలో ప్రమేయం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్‌తో పాటు సమభావన సంఘాలకు చెందిన ముగ్గురు మహిళా ప్రతినిధులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. కుంభకోణం కేసు దర్యాప్తు పూర్తిస్థాయిలో చేపట్టేందుకు రిమాండ్‌లో ఉన్న నలుగురు నిందితులను తిరిగి పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ శనివారం కోర్టులో పిటీషన్ దాఖలు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

ఉమ్మడి జిల్లాలో శనివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇద్దరు, సూర్యాపేట జిల్లాలో ఒకరు, నల్లగొండ జిల్లాలో ఒకరు మృతి చెందారు.


అరుణ మృతదేహం

బీబీనగర్, జనవరి 6: రోడ్డు ప్రమాదంలో మహిళ మతి చెందింది. ఈ సంఘటన మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం..యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూ రు గ్రామానికి చెందిన మాయకోటి అరుణ (50) కుమారుడు భతర్‌కుమార్‌తో కలిసి నూతనంగా కొన్న బైక్‌పై బాలాపూర్‌కు వెళ్లి పూజలు నిర్వహించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో గూడూరు టోల్‌ప్లాజా సమీపంలో పెట్రోల్ బంక్ ఎదురుగా వెనక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన అరుణను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేశ్‌కుమార్ తెలిపారు.

బొమ్మలరామారం: కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతానికి చెందిన ఆదినారాయణ (48) బిల్డర్‌గా పని చేస్తున్నాడని, బిల్డర్ వృత్తిలో భాగంగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలోగల మామిడి తోటలో గెస్ట్ హౌజ్ నిర్మాణ పనులను పూర్తి చేసుకొని తిరిగి హైదరాబాద్‌కు కారులో వెళ్తుండగా తిమ్మాపూర్ గ్రామ సమీపాన రోడ్డు మలుపు వద్ద కారు అదుపు తప్పంది. తప్పడంతో రోడ్డు పక్కనే ఉన్న గుండతో పడిపోవడంతో కారు నుజ్జునుజ్జైన ఆదినారాయణ కారులోనే మృతి చెందాడని ఎస్‌ఐ శంకర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఆదినారాయణ మృతదేహం

నేరేడుచర్ల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన కొణతం గోపిరెడ్డి(70) హుజూర్‌నగర్ రోడ్డులో టీవీఎస్ బైక్‌పై రోడ్డు దాటుతుండగా మిర్యాలగూడ వెళ్తున్న ట్యాంకర్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన గోపిరెడ్డిని మిర్యాలగూడ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుమారుడు కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.


గాయపడి మృతి చెందిన గోపిరెడ్డి(ఇన్‌సెట్‌లో ఫైల్)

గుర్రంపోడు: ఆటో-బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలం లోని శాఖాజీపురం గ్రామ సమీపంలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన హర్ష(22) నాంపల్లి నుంచి శాఖాజీపురం వైపు వెళ్తుండగా మల్లేపల్లి నుంచి ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో హర్ష అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లో పని చేస్తున్నట్లు గుర్తించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

ఆదినారాయణరెడ్డి అంత్యక్రియలు పూర్తి

» నివాళులర్పించిన ఎంపీ గుత్తా

నేరేడుచర్ల, డిసెంబరు6: ఆస్ట్రేలియాలోని సిడ్నీలో మృతి చెందిన కోన ఆదినారాయణరెడ్డి భౌతిక కాయానికి శనివారం స్వగ్రామమైన మండలంలోని ఇంజంవారిగూడెంలో అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న మృతదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్‌లో ఇంజంవారిగూడేనికి తీసుకువచ్చారు. భౌతిక కాయాన్ని నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి సందర్శించి, మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ శాసనసభ్యుడు తిప్పన విజయసింహారెడ్డి, కొంజేటి జ్యోతిబాబు, మోతీలాల్, చెన్నబోయిన సైదులు, శ్రీనివాస రెడ్డి, వల్లపురెడ్డి, సైదులు తదితరులున్నారు.


ఆదినారాయణరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ గుత్తా సుఖేందరరెడ్డి


రోదిస్తున్న నారాయణరెడ్డి భార్య శిరీష, తల్లి, బంధువులు(ఇన్‌సెట్‌లో నారాయణరెడ్డి(ఫైల్)

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

» త్రుటిలో తప్పించుకున్న రైతు

శాలిగౌరారం, జనవరి 6: విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందగా, త్రుటిలో రైతు తప్పించుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని అంబారిపేట గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం..అంబారిపేటకు చెందిన చలకాని మల్లయ్య తన పొలంలో ఎద్దులతో నాగలి దున్నతుండగా పొలం మధ్యలో ఉన్న విద్యుత్‌స్తంభానికి ఉన్న స్టేవైర్‌కు విద్యుత్ ప్రసారం కావడంతో ఎద్దు దానికి తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. రైతు మల్లయ్యకు కూడా షాక్ రావడంతో పొలం నుంచి పరుగెత్తాడు. రైతులు గమనించి ప్రమాదాన్ని గుర్తించి విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమాచారమిచ్చారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తన ఎద్దు మృతి చెందిందని, తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బాధితుడు కోరాడు.

వైద్యం వికటించి మహిళ మృతి

కోదాడరూరల్, జనవరి6: వైద్యం వికటించి మహిళ మృతి చెందిందని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో జరి గింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలంలో ఏఎస్‌ఐగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు కుమా ర్తె నిఖిత(21) కాన్పు కోసం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి రాగా ఆమెను పరీక్షించిన వైద్యులు కాన్పు చేసేందుకు మత్తు ఇంజక్షన్ ఇచ్చారు. దీంతో ఆమెకు కొద్దీ సేపటికే ఫిట్స్ రావడంతో వైద్యులు వెంటనే మెరుగైన వైద్యం కో సం ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని కుటుం బ సభ్యులకు సూచించారు. దీంతో వారు వెంటనే నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తు తమ కుమార్తె మృతికి కార ణం మత్తు డాక్టర్ నరేష్‌నే కారణమని తం డ్రి వెంకటేశ్వర్లు ఆరోపించారు. మోతాదు క న్నా మించి మత్తు ఇవ్వటం వలనే పిట్స్ వ చ్చాయన్నారు. అందువలనే తమ కుమార్తె మృతి చెందిందని తెలిపారు. ఈ విషయంపై మత్తు డాక్టర్ నరేష్‌పై చర్య తీసుకోవాలని పో లీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.


పోలీసులతో వాగ్వివాదం చేస్తున్న మృతురాలి బంధువులు(ఇన్‌సెట్‌లో నిఖిత మృతదేహం)

మృతురాలి బంధువుల ఆందోళన..

సూర్యాపేటక్రైం: ప్రసూతి సందర్భంగా మృతి చెందిన మహిళ మృతదేహాన్ని అప్పగించాలని మృతురాలు బంధువులు శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి ముందు ఆందోళన చేశారు. మృతురాలి భర్త మహేష్, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడకు చెందిన మోదుగు నిఖిత(21) ప్రసవం కోసం కోదాడ ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైద్రాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. నిఖితను తీసుకవెళ్తుండగా మార్గమధ్యలో కోదాడ పోలీసులు అడ్డుకొని కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లారని తెలిపారు. కొద్ది సేపటికి నిఖిత మృతి చెందిందని కేసు నమోదు చేస్తామని మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారన్నారు. వైద్య చికిత్సలు చేసే సమయంలో వైద్యుడు చేసిన పొరబాట్ల కారణంగానే నిఖిత మృతి చెందిందని, వాటిని కప్పిపుచ్చుకునేందుకు వైద్యులు పోలీసులతో ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. తాము దరఖాస్తు ఇవ్వకుండానే కేసు ఎందుకు నమోదు చేస్తారని, ఏవిధంగా పోస్టుమార్టం చేయిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిఖిత మృత దేహాన్ని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే కోదాడలోని ఆస్పత్రిలో ఆదివారం పోస్టుమార్టం చేయించవచ్చని తెలిపారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట డీఎస్పీ ఎం. నాగేశ్వర్‌రావు పట్టణ ఎస్‌ఐలు డానియల్‌కుమార్, క్రాంతికుమార్‌లతో కలిసి ఏరియా ఆస్పత్రికి చేరుకున్నారు. జరిగిన విషయాన్నిఅడిగి తెలుసుకున్నారు. ఉదయం పోస్టుమార్టం చేయించిన తర్వాత మృతదేహాన్ని అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిఖిత మృతికి కారకులైన వారిపై దరఖాస్తుల ఇస్తే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం పోలీసులు కలెక్టర్ సురేంద్ర మోహన్ అనుమతితో సూర్యాపేట ఏరియా ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధవులకు అప్పగించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పరిపాలించే వారికి మంచి పేరే శాశ్వతం

- **మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**
- **గట్టుప్పల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
- **త్వరలో మండలం ఇప్పిస్తామని హామీ**
- **స్పష్టమైన తేదీ చెప్పాలన్న నిరసనకారులు**



సభలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

చండూరు, జనవరి 6: పరిపాలించే వారికి మంచి పేరే శాశ్వతంగా మిగిలి పోతుందని, దాని కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం నల్లగొండ జిల్లా చండూర్ మండలంలోని గట్టుప్పల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మొదట ఆయన గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం చౌరస్తాలో 452 రోజులుగా గట్టుప్పల మండలం ఏర్పాటు కోసం చేపట్టిన దీక్షా శిబిరానికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14ఏళ్లు అలుపెరగని పోరాటాలు చేశామని, ఉద్యమకారుల బాధలను స్వయంగా గుర్తించిన వాళ్లమన్నారు. అందుకే తన వద్దకు అఖిలపక్ష నేతలు, మండల సాధన కమిటీ సభ్యులు వచ్చినప్పుడు కూడా తానే స్వయంగా గ్రామానికి వచ్చి నిరసనకారుల సమక్షం లోనే మండలం విషయంలో స్పష్టమైన ప్రకటన చేస్తానని హామీ ఇచ్చానని గుర్తుచేశారు. అందుకే ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీలను స్వయంగా సీఎం వద్దకు తీసుకెళ్లి మండలం ఇప్పించేందుకు కృషిచేస్తానన్నారు. దీంతో మండలంగా ఎప్పుడు ప్రకటిస్తారో చెప్పాలని నిరసన కారులు కోరగా.. ఇక్కడే పేపరు మీద రాసిస్తే తీరే సమస్య కాదని, మండల ప్రకటనకు కావలసిన చర్యలన్నింటినీ త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. మండల సాధన ఉద్యమంలో భాగంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఏర్పుల యాదయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం ఆందోళనకారులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. మండలం ప్రకటించే వరకూ నిరసనలు ఆపబోమని స్పష్టంచేశారు.

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గట్టుప్పల మండలం కోసం అసెంబ్లీలో కూడా ప్రస్తావించానన్నారు. మండలానికి కావలసిన అన్ని అర్హతలున్నాయని అన్నారు. ఇది రాజకీ అంశం కాదని ప్రజల అంశమన్నారు. అంతకుముందు గ్రామంలోని ధనలక్ష్మి సిల్క్ సొసైటీకి రూ.28లక్షలతో, చేనేత సహకార సంఘానికి రూ.32లక్షలతో నిర్మించనున్న భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.32లక్షలతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులను, రూ.86లక్షలతో ట్యాకుల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌరవ ఉప్పల్, ఆర్డీఓ వెంకటాచారి, ఎంపీడీఓ జేబీ శైలజ, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ వెంకన్న, జడ్పీటీసీలు సంతోష శేఖర్, శివకుమార్, వెంకన్న, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ జగన్నాథం, ఎంపీటీసీ చంద్రయ్య, ఆంజనేయులు, వాసుదేవులు, ఆంజనేయులు, ఆప్కో మాజీ డైరెక్టర్ వెంకటేశం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, చేనేత జౌళీ శాఖాధికారులు, మార్కెట్ చైర్మన్ జగ్రాం నాయక్, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు భిక్షం, జనార్దన్ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు



రైతు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం, జగదీష్‌రెడ్డి

- **మంత్రులు పోచారం, జగదీష్‌రెడ్డి**

చిట్యాల, జనవరి 6: టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్X శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తిలో ఎకరానికి రూ.4వేల పెట్టుబడి పంపిణీ అంశంపై శనివారం రైతులతో మంత్రులు సమావేశమయ్యారు. ఎకరానికి రూ.4వేలు ఏ విధంగా పంపిణీ చేయాలి అని మంత్రులు రైతులను ప్రశ్నించగా రైతులు పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. అలాగే వ్యవసాయానికి 24గంటల కరెంటు వద్దని, 10 నుంచి 12గంటలు సరిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా పోచారం, జగదీశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ గతంలో నినాదాలకే పరిమితమైన రైతు సంక్షేమం ఇప్పుడు నిజమవుతోందన్నారు. రెండు పంటలకు నీళ్లు, 24గంటల కరెంటు, పెట్టుబడి ఖర్చులు, మద్దతు ధర ఇచ్చి రైతులు ఆత్మగౌరవంతో బతకడానికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారన్నారు. గతంలో రైతులు తమ బిడ్డలకు అప్పులు వారసత్వంగా ఇచ్చే వారని, ఇక నుంచి ఆత్మగౌరవాన్ని వారసత్వంగా ఇస్తారన్నారు. గతంలో శిస్తు రూపేణా రైతు నుంచి డబ్బులు వసూలు చేయగా, ఇప్పుడు రైతుకే రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందన్నారు. రైతులకు సేవ చేయడానికి రాష్ట్రంలో 2,630మంది ఏఈవోలు పని చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌరవ్ఉప్పల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ ఇనX చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ జగనX మోహనX , సర్పంచX శిశుపాల్‌రెడ్డి, ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ రవీందర్, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉపసర్పంచX జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

- **ప్రొఫెసర్ కంచె ఐలయ్య**

నాగార్జునసాగర్, జనవరి 6: జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, అప్పుడే సమాజం లో కుల వివక్ష నశిస్తుందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. శనివారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో విజయవిహార్ అతిథి గృహంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉద్యోగాలను జనాభా ప్రతిపాదికన పంచుకునే రోజులు వచ్చాయని, అందుకే దేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం వారు రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ఒకప్పుడు దళితులని అంటరానివారిగా చూసిన అగ్రకులాల వారు నేడు మా కులాన్ని ఎస్సీ జాబితాలో కలపాలని ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. విద్య, ఎన్నికలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కావాలని అనాడే అంబేద్కర్ అడిగారని తెలిపారు. ప్రైవేటు రంగాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని పేర్కొన్నారు. నేడు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగం కోసం వెలితే ఇంగ్లీష్ తప్పనిసరిగా రావాలని అంటున్నారని తెలిపారు. అందుకే దేశంలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంగా మార్చాలని, దళితుల పిల్లలు ఉన్నత చదువులు చదువు కుంటారని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్‌మాదిగ మాట్లాడుతూ మొత్తం సమాజాన్ని, రాజకీయ పార్టీలను ప్రభావితం చేసిన ఉద్యమం ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అన్నారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో మొదటి శాస్త్రవేత్తలు మాదిగలే అని అన్నారు. స్వచ్ఛభారత్‌కు పునాది వేసింది కూడా మాదిగలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పాపయ్యమాదిగ, శ్రీనివాస్, పెద్దన్న, రత్నయ్య, శంకరం, రామన్న, బాబు, గణేష్, తులసీదాస్, సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు రమణయ్య, సల్మాన్‌రాజు, వెంకటేశ్వర్లు, ఎలీసా పాల్గొన్నారు.



సభలో అభివాదం చేస్తున్న నాయకులు


ద్వితీయ బహుమతి అందుకుంటున్న విజయకుమారి


సరితకు కన్సోలేషన్X బహుమతి అందజేస్తున్న ఎస్పీ


సుజాతకు కన్సోలేషన్X బహుమతి అందజేస్తున్న సుధీర్(సుధీర్ యాడ్ ఏజెన్సీ)


నాగమల్లేశ్వరికి కన్సోలేషన్X బహుమతి అందజేస్తున్న జానీ(రుక్సానా జ్యూయలర్స్), నాగరాజు(హాలీవుడ్ షూ మార్ట్)


జెమిని, గోల్డ్‌డ్రాప్ లోగో వేసిన యువతులకు కన్సోలేషన్X బహుమతి అందజేస్తున్న ఎస్పీ


తృతీయ బహుమతి అందుకుంటున్న శైలజ


పోటీలను పరిశీలిస్తున్న 'ఆంధ్రజ్యోతి' ఎడిటోరియల్ సిబ్బంది


ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న 'జగిని' వెంకన్న







గోల్డ్‌డ్రాప్ లోగో వేస్తున్న యువతి


జెమిని టీ లోగో వేస్తున్న యువతి

ఆకట్టుకున్న 'ఆంధ్రజ్యోతి'

ముత్యాల ముగ్గులు


పోటీలను పరిశీలిస్తున్న అడ్వర్టైజ్‌మెంట్ సిబ్బంది


పోటీలను పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసులు


పోటీలకు హాజరైన ధర్మానాయక్‌తో 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది




ఎన్X జీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

మరిన్ని చిత్రాలు www.andhrajyothy.com


పోటీలను పరిశీలిస్తున్న 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది


పోటీలకు హాజరైన మహిళలు



ముగ్గులు పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు



"ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు శనివారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో ఆకట్టుకున్నాయి. టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు"... ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్ సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్ డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్ రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్ (1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ

ఎస్‌జీటీ సోషల్ మెథడ్స్

కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి..
1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్ లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్ డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.



కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్‌ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel. (C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard
(C) easy (D) early
62. (A) rulers (B) kings
(C) heads (D) chiefs
63. (A) influential (B) corrupted
(C) useless (D) beautiful
64. (A) middle (B) evening
(C) night (D) end
65. (A) proved (B) appeared
(C) viewed (D) cleared
66. (A) materials (B) thoughts
(C) issues (D) discussions
67. (A) evident (B) ambiguous
(C) vague (D) indecisive
68. (A) accord (B) talks
(C) issues (D) thoughts
69. (A) economic (B) political
(C) powerful (D) praiseworthy
70. (A) expected (B) existing
(C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology
(C) ideas (D) taste
72. (A) on (B) of
(C) in (D) for
73. (A) shopper (B) client
(C) man (D) businessmen
74. (A) gaudy (B) accessible
(C) reliable (D) durable
75. (A) tackled (B) simplified
(C) resolved (D) solved
76. (A) genuine (B) laboured
(C) impulsive (D) inborn
77. (A) ahead (B) along
(C) through (D) around
78. (A) amenities (B) comforts
(C) luxuries (D) necessities
79 (A) connoisseurs (B) artists
(C) experts (D) scientists
80. (A) local (B) particular
(C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing
(C) developed (D) developing
82. (A) handicap (B) disadvantage
(C) inability (D) incapacity
83. (A) import (B) export
(C)scientific (D) invention
84. (A) banked (B) traded
(C) carried (D) expected
85. (A) since (B) ago
(C) earlier (D) back

KEY							
		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్

అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1

వెబ్‌సైట్: http://jntua.ac.in/

పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం దూర విద్య ద్వారా వివిధ పీజీ, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ(మేథ్స్, జువాలజీ).

అర్హత: సంబంధిత విభాగంలో బీఎస్సీ ఉత్తీర్ణత.

- ఎంఎ(ఇంగ్లీష్, తెలుగు, మ్యూజిక్ అండ్ ఉమెన్ స్టడీస్), ఎల్ఎల్ఎం(లా డిగ్రీ ఉండాలి).

అర్హత: ఏదైనా డిగ్రీ. ఎంఎ మ్యూజిక్‌లో చేరాలంటే బిఎ మ్యూజిక్ చేసి ఉండాలి.

పీజీ డిప్లొమా కోర్సులు: ఫ్యామిలీ అండ్ హెల్త్ కౌన్సెలింగ్, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, పబ్లిక్ రిలేషన్స్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్.

అర్హత: ఏదైనా డిగ్రీ.

డిప్లొమా కోర్సులు: మ్యూజిక్

అర్హత: పదో తరగతితో పాటు మ్యూజిక్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 మార్చి 31

వెబ్‌సైట్: http://www.spmvv.ac.in/

అవనిపై హరివిల్లు..!

- ఘనంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- అలరించిన రంగవల్లులు
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం రంగవల్లులు
- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

నల్లగొండవిద్య, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ము త్యాలముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు, జగిని టెక్స్‌టైల్స్' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఉదయం 9 నుంచి ప్రారంభమైన ఈ ముగ్గుల పోటీల్లో 110 మంది మహిళలు పాల్గొన్నారు. గతంలో మాదిరికంటే ఈ ఏడాది పోటీ మరింత పెరిగింది. కాగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఏడు కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ కూడా బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి నకిరేకల్‌కు చెందిన మిర్యాల రూప, ద్వితీయ బహుమతి మిర్యాలగూడకు చెందిన విజయకుమారి, తృతీయ బహుమతి పట్టణానికి చెందిన సౌజన్యలు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ. 5వేల విలువైన చీర, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేల చీరతో పాటు మిగిలిన వారికి జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న సహకారంతో బహుమతులను అందజేశారు. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. తెలంగాణ పల్లెలో ముగ్గుల పోటీలకు ప్రత్యేకత ఉంటుందని, ప్రస్తుతం అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చిన తర్వాత కొంత మేరకు తగ్గినా ముగ్గులకు ప్రాధాన్యం తగ్గలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూనే సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. 13ఏళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తూ మహిళల రంగవల్లులను ముందుకు తీసుకెళ్లడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. బ్రాంచి మేనేజర్ మస్తాన్‌బాబు మాట్లాడుతూ ముత్యాల ముగ్గుల పోటీలను గత 13 ఏళ్లుగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద అధిక సంఖ్యలో పాల్గొని ద్విగ్విజయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్యూరో ఇన్‌చార్జి మధుసూదన్ మాట్లాడుతూ వార్తలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారిని ప్రోత్సహించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ప్రథమ బహుమతి సాధించిన విజేతను తమ సంస్థయే అన్ని ఏర్పాట్లు చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తుందన్నారు. ప్రముఖ కవి వేణు సంకోజు మాట్లాడుతూ ప్రపంచంలో అతి ఎక్కువ ముగ్గులు వేసేది తెలంగాణలోనేనన్నారు. ప్రపంచ ముఖాన అలంకరించిన రంగుల హరివిల్లు ముగ్గులు అన్నారు. ముగ్గులు వేసే కలలతో ఎన్జీ కళాశాల మైదానం రంగులమయమై పోయిందని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా వేణుసంకోజు, అమరావతి, ధనమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి బి.కళ్యాణ్‌నాగేశ్వర్‌రావు, ఏబీఎన్ రిపోర్టర్ మర్రి మహేందర్‌రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి కృష్ణమాచారి, హాలీవుడ్ షూస్ అధినేత నాగరాజు, రుక్సాన జ్యుయలరీస్ యజమాని జాని, పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, సబ్‌ఎడిటర్లు హరీష్, రాజు, అజీజ్, అంజద్, నర్సింహారావు, శ్రవణ్, రిపోర్టర్లు బుచ్చిరెడ్డి, ఉబ్బని సైదులు, చంద్రశేఖర్, గిరి ప్రసాద్, పొట్టెపాక దామోదర్, ఏడీవీటీ సిబ్బంది మైలపల్లి శ్రీనివాసరావు, చిరంజీవి, కృష్ణ, అకౌంటెంట్ వెంకన్న, ఏడీవీటీ అకౌంటెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ ఎన్జీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

విజేతలు వీరే....

ప్రథమ బహుమతి మిర్యాల రూప, ద్వితీయ బహుమతి విజయలక్ష్మి, తృతీయ బహుమతి సౌజన్యలు కైవసం చేసుకున్నారు. అదే విధంగా సరిత, ఎన్.శ్రీలత, ఎం. సరస్వతి, జి. సరిత, నాగమల్లేశ్వరి, పి.కవిత, క్రాంతి కన్సోలేషన్ బహుమతులు పొందారు.

చాలా ఆనందంగా ఉంది



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. మూడేళ్లుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొంటున్నా. ఈ సారి ప్రథమ బహుమతి దక్కడం మరిచిపోలేనిది. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు భర్తతో కలిసి పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు బహుమతిని తీసుకువస్తా.

మిర్యాల రూప, నకిరేకల్, ప్రథమ బహుమతి విజేత

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...



చిన్నప్పటి నుంచి నాకు ముగ్గులపై ఆసక్తి. ఇంటిముందు వేస్తా. తప్పుగా వేస్తే మానాన్న గారు మందలించే వారు. అమ్మ కూడా నేర్పించేది. వారి సహకారంతోనే నేను ఈ రోజు రెండవ బహుమతి సాధించా. ప్రతి ఏడాది ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో తప్పకుండా పాల్గొంటున్నా. ఈ సారి బహుమతి రావడం మంచి అనుభూతినిచ్చింది.

విజయకుమారి, మిర్యాలగూడ, ద్వితీయ బహుమతి విజేత

గతంలో మూడో బహుమతి సాధించా



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ప్రతి ఏడాది పాల్గొంటున్నా. గతంలో కూడా మూడో బహుమతిని సాధించా. ఈ ఏడాది మహిళలు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పోటీ కూడా పెరిగింది. భవిష్యత్‌లో కూడా ఈ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి సాధిస్తా.

సౌజన్య, తృతీయ బహుమతి విజేత

దేవరకొండను చెత్త రహిత నగరపంచాయతీగా తీర్చిదిద్దాలి

నగరపంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్

దేవరకొండ, జనవరి 6: దేవరకొండను చెత్త రహిత నగరపంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని నగరపంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్, కమిషనర్ పూర్ణచందర్‌రావు కోరారు. శనివారం నగర పంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 2018లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 72 మున్సిపాలిటీలలో తడిచెత్తను ఎరువులుగా మార్చడం, పొడిచెత్తను రిసైక్లింగ్ చేయడానికి సన్నాహాలు చేపట్టిందన్నారు. నగరపంచాయతీ ప్రజలు చెత్తను చెత్త బుట్టలలోనే వేయాలని, రోడ్లపై వేస్తే రూ. 500 నుంచి రూ. 2 వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పట్టణానికి 1343 మరుగుదొడ్లు మంజూరుకాగా 1072 పూర్తయినట్లు తెలిపారు. ప్రధాన సెంటర్లలో ప్రజల కోసం మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోటి రూపాయల వరకు ఇంటి టాక్స్‌లు బకాయి ఉందని, టాక్స్ చెల్లించి నగరపంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టుటకు చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, విద్యుత్ సమస్య పరిష్కారమైందన్నారు. సమావేశంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ జాన్‌యాదవ్ తదితరలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంజ్యానాయక్

● దేవరకొండ నగరపంచాయతీలో జరిగే అభివృద్ధి పనులలో అధికారులు ప్రొటోకాల్ పాటించడంలేదని నగరపంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దేవరకొండ ఖిల్లా ఆర్చి శంకుస్థాపనకు నగరపంచాయతీ చైర్మన్ అయిన తనను ఆహ్వానించకుండా ప్రొటోకాల్ ఉల్లంగించారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ అధికారులు అభివృద్ధి పనులలో ప్రొటోకాల్ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, విచారణ జరిపి అధికారుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

ముక్కిన బియ్యం వచ్చాయని తహసీల్దార్‌కు ఫిర్యాదు

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 6: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసిన బియ్యం ముక్కిపట్టినవి రావడంతో మండలం బాలాజీనగర్ తండావాసులు శనివారం బియ్యం తీసుకెళ్ళేందుకు నిరాకరించారు. స్థానిక రేషన్‌షాపుకు 6 క్వింటాళ్ల బియ్యం శనివారం దిగుమతి అయ్యాయి. రేషన్ తీసుకెళ్లేందుకు వినియోగదారులురాగా బియ్యం ముక్కిపట్టి ఉండడం, బియ్యం ముద్దలుగా మారి వాసన వస్తుండడంతో అవి తీసుకెళ్ళేందుకు నిరాకరించారు. ఈ విషయమై తహసీల్దార్‌కు నాగరాజుకు ఫిర్యాదు చేశారు. కాగా పెద్దవూర గోదాం నుంచి బియ్యం సరఫరా అయ్యాయని డీలర్ బాలాజీ తెలిపారు. తహసీల్దార్ ము క్కిపట్టిన బియ్యాన్ని పంపిణీ చేయొద్దని, గోదాంకు పంపించి నాణ్యమైన బియ్యం అందజేయాలని డీలర్‌ను ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభ

కొండమల్లేపల్లి, జనవరి 6: గ్రామంలో సమస్యలు పరిష్కరించుకునేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కొండమల్లేపల్లి సర్పంచ్ అందుగుల ముత్యాలు పేర్కొన్నారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో వివక్ష

బీల్యానాయక్

డిండి, జనవరి 6: డిండి ఎత్తిపోతలలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు కేతావత్ బీల్యానాయక్ అన్నారు. శనివారం రుద్రయగూడెం గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తమ సోంత జిల్లాలో భూ నిర్వాసి తులకు ఎకరాకు రూ. 16 లక్షలు చెల్లిస్తుండగా, డిండి ఎత్తిపోతల భూ నిర్వాసితులకు కేవలం రూ.4 లక్షల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన ప్రతి రైతుకు ఒకే ప్రాతిపదికన సమాన పరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలైన దళితులకు మూడెఎకరాల భూమి, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు, ఇంటికో ఉద్యోగం వంటి హామీలు విస్మరించారని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యదిక మెజార్టీఈతో గెలుపొంది అధికారం చేపట్టడం ఖాయన్నారు. జిల్లా నాయకులు భగ వంతరావు మాట్లాడుతూ వావిల్‌కోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తికుంట, రాముని చెరువులను డిండి నీటితో నింపాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో హరిలాల్, శ్రీనివాసచారి, పేట కొండల్, ఎర్ర సాయిలు, ఆరేకంటి జగన్, పెద్దయ్య, కృష్ణయ్య, చిన్న రాములు, వెంకటయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై శాస్త్రీయ అధ్యయనం

మునుగోడు రూరల్, జనవరి6: తెలంగాణ ప్రాంతంలోని గ్రామాల్లో రైతు సమస్యలపై శాస్త్రీయ అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం వినూత్నంగా టీజేఏసీ 'గ్రామాల రైతులపై శాస్త్రీయ అధ్యయనం' కార్యక్రమం చేపట్టిందని జేఏసీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ తోట నర్సింహాచారి అన్నారు. శనివారం మండలంలోని గూడపూర్‌లో అధ్యయన బృందం పర్యటించి రైతుల సమస్య లు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు తగ్గకపోవగా పెరిగాయని, గ్రామాల్లో రైతులు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ పన్నాల గోపాల్‌రెడ్డి, నాయకులు నన్నూరి బుచ్చిరెడ్డి, వీరూనాయక్, ఆకుల నగేష్, బి.వెంకటాచారి, సర్పంచ్ దేశిడి యాద య్య, నన్నూరు వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, పాపయ్య, మల్లారెడ్డి, అమృతారెడ్డి, సత్తయ్య, భద్రయ్య పాల్గొన్నారు.

అవనిపై హరివిల్లు..!

- ఘనంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- అలరించిన రంగవల్లులు
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం రంగవల్లులు
- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

నల్లగొండవిద్య, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమిని టీము త్యాలముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు, జగిని టెక్స్‌టైల్స్' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఉదయం 9 నుంచి ప్రారంభమైన ఈ ముగ్గుల పోటీల్లో 110 మంది మహిళలు పాల్గొన్నారు. గతంలో మాదిరికంటే ఈ ఏడాది పోటీ మరింత పెరిగింది. కాగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఏడు కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ కూడా బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి నకిరేకల్‌కు చెందిన మిర్యాల రూప, ద్వితీయ బహుమతి మిర్యాలగూడకు చెందిన విజయకుమారి, తృతీయ బహుమతి పట్టణానికి చెందిన సౌజన్యలు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ. 5వేల విలువైన చీర, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేల చీరతో పాటు మిగిలిన వారికి జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న సహకారంతో బహుమతులను అందజేశారు. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. తెలంగాణ పల్లెలో ముగ్గుల పోటీలకు ప్రత్యేకత ఉంటుందని, ప్రస్తుతం అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చిన తర్వాత కొంత మేరకు తగ్గినా ముగ్గులకు ప్రాధాన్యం తగ్గలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూనే సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. 13ఏళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తూ మహిళల రంగవల్లులను ముందుకు తీసుకెళ్లడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. బ్రాంచి మేనేజర్ మస్తాన్‌బాబు మాట్లాడుతూ ముత్యాల ముగ్గుల పోటీలను గత 13 ఏళ్లుగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద అధిక సంఖ్యలో పాల్గొని ద్విగ్విజయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్యూరో ఇన్‌చార్జి మధుసూదన్ మాట్లాడుతూ వార్తలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారిని ప్రోత్సహించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ప్రథమ బహుమతి సాధించిన విజేతను తమ సంస్థయే అన్ని ఏర్పాట్లు చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తుందన్నారు. ప్రముఖ కవి వేణు సంకోజు మాట్లాడుతూ ప్రపంచంలో అతి ఎక్కువ ముగ్గులు వేసేది తెలంగాణలోనేనన్నారు. ప్రపంచ ముఖాన అలంకరించిన రంగుల హరివిల్లు ముగ్గులు అన్నారు. ముగ్గులు వేసే కలలతో ఎన్జీ కళాశాల మైదానం రంగులమయమై పోయిందని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా వేణుసంకోజు, అమరావతి, ధనమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి బి.కళ్యాణ్‌నాగేశ్వర్‌రావు, ఏబీఎన్ రిపోర్టర్ మద్రి మహేందర్‌రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి కృష్ణమాచారి, హాలీవుడ్ షూస్ అధినేత నాగరాజు, రుక్సాన జ్యూయలరీస్ యజమాని జాని, పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, సబ్‌ఎడిటర్లు హరీష్, రాజు, అజీజ్, అంజద్, నర్సింహారావు, శ్రవణ్, రిపోర్టర్లు బుచ్చిరెడ్డి, ఉబ్బని సైదులు, చంద్రశేఖర్, గిరిప్రసాద్, పొట్టెపాక దామోదర్, ఏడీవీటీ సిబ్బంది మైలపల్లి శ్రీనివాసరావు, చిరంజీవి, కృష్ణ, అకౌంటెంట్ వెంకన్న, ఏడీవీటీ అకౌంటెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ ఎన్జీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

విజేతలు వీరే....

ప్రథమ బహుమతి మిర్యాల రూప, ద్వితీయ బహుమతి విజయలక్ష్మి, తృతీయ బహుమతి సౌజన్యలు కైవసం చేసుకున్నారు. అదే విధంగా సరిత, ఎన్.శ్రీలత, ఎం. సరస్వతి, జి. సరిత, నాగమల్లేశ్వరి, పి.కవిత, క్రాంతి కన్సోలేషన్ బహుమతులు పొందారు.

చాలా ఆనందంగా ఉంది

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. మూడేళ్లుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొంటున్నా. ఈ సారి ప్రథమ బహుమతి దక్కడం మరిచిపోలేనిది. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు భర్తతో కలిసి పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు బహుమతిని తీసుకువస్తా.



మిర్యాల రూప, నకిరేకల్, ప్రథమ బహుమతి విజేత

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...

చిన్నప్పటి నుంచి నాకు ముగ్గులపై ఆసక్తి. ఇంటిముందు వేస్తా. తప్పుగా వేస్తే మానాన్న గారు మందలించే వారు. అమ్మ కూడా నేర్పించేది. వారి సహకారంతోనే నేను ఈ రోజు రెండవ బహుమతి సాధించా. ప్రతి ఏడాది ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో తప్పకుండా పాల్గొంటున్నా. ఈ సారి బహుమతి రావడం మంచి అనుభూతినిచ్చింది.



విజయకుమారి, మిర్యాలగూడ, ద్వితీయ బహుమతి విజేత



గతంలో మూడో బహుమతి సాధించా

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ప్రతి ఏడాది పాల్గొంటున్నా. గతంలో కూడా మూడో బహుమతిని సాధించా. ఈ ఏడాది మహిళలు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పోటీ కూడా పెరిగింది. భవిష్యత్‌లో కూడా ఈ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి సాధిస్తా.

సౌజన్య, తృతీయ బహుమతి విజేత

నేటి నుంచి మరియమాత తిరునాళ్లు

నల్లగొండ కల్చరల్, జనవరి 6: జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని మరియగిరిపై వెలసిన మరియమాత తిరునాళ్ల ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. ఇప్పటికే మరియగిరిని వివిధ రంగులు, విద్యుత్ దీపాలతో అలంకరంచారు. భక్తుల కోసం అన్ని వసతులు కల్పించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రార్థనలు చేస్తారు. ప్రతిరోజు సాయంత్రం మరియగిరిపై ప్రత్యేక ప్రార్థనలు కొనసాగుతాయి. మరియగిరి క్షేత్ర డైరెక్టర్ ఫాదర్ యువరాజ్, మోన్ సిగ్నర్ ఆరోగ్యం తిరునాళ్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. మరియగిరి అంతా తిరునాళ్లతో ఇప్పటికే సందడిగా మారింది. భక్తులు ఇప్పటికే మరియగిరికి చేరుకుని జాగారం చేస్తున్నారు. ముగింపు రోజున నల్లగొండ పీఠాధిపతి బిషప్ గోవిందుజోజి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.

గుర్తింపు కార్డులు తీసుకోవాలి

రామగిరి, జనవరి 6: జిల్లాలో కూరగాయలు పండించే రైతులు మార్కెట్ యార్డులో తమ కూరగాయలను విక్రయించుకునేందుకు గుర్తింపు కార్డులు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి అలీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికో సం రైతుబజార్‌లో ఇస్తున్న ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి



వివిధ వేషధారణలో చిన్నారులు

ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు

నల్లగొండ విద్య, జనవరి 6: చదువుతో పాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని ఎస్పీ డివిశ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దేరవకొండ రోడ్డులో ఉన్న మాంట్‌పోర్టు స్కూల్ వార్షిక క్రీడా దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని అన్నారు. ఆసక్తి గల క్రీడల్లో విద్యార్థులు రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. క్రీడా సర్టిఫికెట్‌ను ఉద్యోగవకాశాలకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత సెయింట్ ఆల్ఫోన్సెస్ స్కూల్‌కు ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన మాంట్‌పోర్టు స్కూల్‌కు వాటర్‌ప్లాంట్‌ను అందించేందుకు కృషి చేస్తానన్నారు. డీఈవో చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఫ్యాషన్ డ్రెస్ కాంపిటేషన్ అద్భుతంగా ఉందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, ప్రిన్సిపాల్ లూర్దురాజు, అరుణ్‌కుమార్, థామస్‌రెడ్డి, చిన వెంకట్‌రెడ్డి, ప్రేమలత, జీవన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు, డీఈవో చైతన్యజైని

సమస్యల పరిష్కారానికి వడ్డెరలు ఏకంకావాలి

నల్లగొండఅర్బన్, జనవరి 6: వడ్డెరల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం వడ్డెరలంతా ఏకం కావాలని వడ్డెర హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు భిక్షపతిరావు అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ రోడ్డులోని సంఘం కార్యాలయం ఆవరణలో ఈ నెల 21వ తేదీన వడ్డెర గర్జన బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వడ్డెరలకు ప్రభుత్వం వడ్డెరలకు రుణాలందించాలని, ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లు, కంప్రెసర్లు ఉచితంగా అందజేయాలని కోరారు. కులవృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వడ్డెరలకు ప్రభుత్వం రుణాలను అందించాలని, క్వారీలపై హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. బహిరంగ సభకు వడ్డెర కులస్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు రూపని సైదులు, ఒర్సు అంజయ్య, రూపని భీముడు వెంకన్న, వల్లపు బుద్ధుడు, రామచంద్రు, లింగస్వామి, పాండు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతిరావు

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి

నల్లగొండ విద్య, జనవరి 6: ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో నిబద్ధతగా పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని డీఈవో చైతన్య జైని సూచించారు. డీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2018 క్యాలెండర్, డైరీని శనివారం తన కార్యాలయంలో ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సోమయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్‌రెడ్డి, వెంకులు, ఉపాధ్యక్షులు వెంకటేశం, అంజయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అవనిపై హరివిల్లు..!

- ఘనంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముగ్గుల పోటీలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- అలరించిన రంగవల్లులు
- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం రంగవల్లులు
- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

నల్లగొండవిద్య, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమిని టీము త్యాలముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు, జగిని టెక్స్‌టైల్స్' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఉదయం 9 నుంచి ప్రారంభమైన ఈ ముగ్గుల పోటీల్లో 110 మంది మహిళలు పాల్గొన్నారు. గతంలో మాదిరికంటే ఈ ఏడాది పోటీ మరింత పెరిగింది. కాగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఏడు కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ కూడా బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి నకిరేకల్‌కు చెందిన మిర్యాల రూప, ద్వితీయ బహుమతి మిర్యాలగూడకు చెందిన విజయకుమారి, తృతీయ బహుమతి పట్టణానికి చెందిన సౌజన్యలు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ. 5వేల విలువైన చీర, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేల చీరతో పాటు మిగిలిన వారికి జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న సహకారంతో బహుమతులను అందజేశారు. పోటీల అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. తెలంగాణ పల్లెలో ముగ్గుల పోటీలకు ప్రత్యేకత ఉంటుందని, ప్రస్తుతం అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చిన తర్వాత కొంత మేరకు తగ్గినా ముగ్గులకు ప్రాధాన్యం తగ్గలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూనే సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. 13ఏళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తూ మహిళల రంగవల్లులను ముందుకు తీసుకెళ్లడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. బ్రాంచి మేనేజర్ మస్తాన్‌బాబు మాట్లాడుతూ ముత్యాల ముగ్గుల పోటీలను గత 13 ఏళ్లుగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద అధిక సంఖ్యలో పాల్గొని ద్విగ్విజయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్యూరో ఇన్‌చార్జి మధుసూదన్ మాట్లాడుతూ వార్తలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారిని ప్రోత్సహించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ప్రథమ బహుమతి సాధించిన విజేతను తమ సంస్థయే అన్ని ఏర్పాట్లు చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తుందన్నారు. ప్రముఖ కవి వేణు సంకోజు మాట్లాడుతూ ప్రపంచంలో అతి ఎక్కువ ముగ్గులు వేసేది తెలంగాణలోనేనన్నారు. ప్రపంచ ముఖాన అలంకరించిన రంగుల హరివిల్లు ముగ్గులు అన్నారు. ముగ్గులు వేసే కలలతో ఎన్జీ కళాశాల మైదానం రంగులమయమై పోయిందని అన్నారు. న్యాయ నిర్ణేతలుగా వేణుసంకోజు, అమరావతి, ధనమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి బి.కళ్యాణ్‌నాగేశ్వర్‌రావు, ఏబీఎన్ రిపోర్టర్ మర్రి మహేందర్‌రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి కృష్ణమాచారి, హాలీవుడ్ షూస్ అధినేత నాగరాజు, రుక్సాన జ్యూయలరీస్ యజమాని జాని, పీసీ ఇన్‌చార్జి పులిమామిడి మహేందర్‌రెడ్డి, సబ్‌ఎడిటర్లు హరీష్, రాజు, అజీజ్, అంజద్, నర్సింహారావు, శ్రవణ్, రిపోర్టర్లు బుచ్చిరెడ్డి, ఉబ్బని సైదులు, చంద్రశేఖర్, గిరిప్రసాద్, పొట్టెపాక దామోదర్, ఏడీవీటీ సిబ్బంది మైలపల్లి శ్రీనివాసరావు, చిరంజీవి, కృష్ణ, అకౌంటెంట్ వెంకన్న, ఏడీవీటీ అకౌంటెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ ఎన్జీ కళాశాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

విజేతలు వీరే....

ప్రథమ బహుమతి మిర్యాల రూప, ద్వితీయ బహుమతి విజయలక్ష్మి, తృతీయ బహుమతి సౌజన్యలు కైవసం చేసుకున్నారు. అదే విధంగా సరిత, ఎన్.శ్రీలత, ఎం. సరస్వతి, జి. సరిత, నాగమల్లేశ్వరి, పి.కవిత, క్రాంతి కన్సోలేషన్ బహుమతులు పొందారు.

చాలా ఆనందంగా ఉంది



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. మూడేళ్లుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొంటున్నా. ఈ సారి ప్రథమ బహుమతి దక్కడం మరిచిపోలేనిది. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు భర్తతో కలిసి పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు బహుమతిని తీసుకువస్తా.

మిర్యాల రూప, నకిరేకల్, ప్రథమ బహుమతి విజేత

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే...



చిన్నప్పటి నుంచి నాకు ముగ్గులపై ఆసక్తి. ఇంటిముందు వేస్తా. తప్పుగా వేస్తే మానాన్న గారు మందలించే వారు. అమ్మ కూడా నేర్పించేంది. వారి సహకారంతోనే నేను ఈ రోజు రెండవ బహుమతి సాధించా. ప్రతి ఏడాది ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో తప్పకుండా పాల్గొంటున్నా. ఈ సారి బహుమతి రావడం మంచి అనుభూతినిచ్చింది.

విజయకుమారి, మిర్యాలగూడ, ద్వితీయ బహుమతి విజేత



గతంలో మూడో బహుమతి సాధించా

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో ప్రతి ఏడాది పాల్గొంటున్నా. గతంలో కూడా మూడో బహుమతిని సాధించా. ఈ ఏడాది మహిళలు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పోటీ కూడా పెరిగింది. భవిష్యత్‌లో కూడా ఈ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతి సాధిస్తా.

సౌజన్య, తృతీయ బహుమతి విజేత

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ అర్బన్, జనవరి 6: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూ పట్టణ అధ్యక్షుడు చిత్రం సన్ని మాటాడారు. కార్యక్రమంలో మస్తాన్, మహేష్, లాలు, ప్రశాంత్, అజయ్, సందీప్, వెంకటేశ్వర్లు, వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

మిర్యాలగూడ అర్బన్, జనవరి 6: పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకు చెందిన రాగిరెడ్డి మట్టారెడ్డి అనే వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లినట్లు శనివారం వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికొచ్చిన మట్టారెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఇంటి ఎదుట పార్క్ చేసి లోపలికి వెళ్లాడు. భోజనం అనంతరం బయటకు వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లుగా భావించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: టీఆర్ఎస్



చెక్కును అందజేస్తున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అల్లుగబెల్లి అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, జనవరి 6: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అల్లుగబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన జయమ్మ, ఇందిరలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 60వేల చెక్కులను అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయనిధిని ఆపదలో ఉన్న పేదలందరూ ఉపయోగించుకునేలా టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. కేసీఆర్ కిట్ల పంపిణీ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. కార్యక్రమంలో గాయం ఉపేందర్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పయిడిమర్రి నర్సింహారావు, గుడిసె దుర్గాప్రసాద్, చల్లా వెంకటేశ్వర్లు, గంధం సైదులు, మంగునాయక్, గోన అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ లేబర్ సిఫారసులను అమలు చేయాలి: సీఐటీయూ

హాలియా, జనవరి 6: దేశవ్యాప్తంగా పని చేస్తున్న కార్మికులందరికి 45వ ఇండియన్ లేబర్ సిఫారస్సులను అమలు చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను రూపొందిస్తున్నట్లు ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా పలు స్కూళ్లలో లక్షలాది మంది కార్మికులు పని చేస్తున్నారని వారికి కనీస వేతనంగా రూ.18వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా పీఎఫ్ ఈఎస్ఐ లాంటి చట్టబద్ధత సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఆవుతా సైదులు, నాయకులు వేములకొండ పుల్లయ్య, పంతునాయక్, ఫాతిమాబేగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చినపాక లక్ష్మీనారాయణ

'పార్టీ బలోపేతానికి కృషి'

మాడ్గులపల్లి, జనవరి 6: సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాల ని టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్ కోరారు. శనివారం మండలకేంద్రంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఇమ్రాన్, రాంబాబు, జనార్ధన్, రమేష్‌నాయక్, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

'ఆస్పత్రిని విస్తరించాలి'

మిర్యాలగూడ టౌన్, జనవరి 6: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని విస్తరించాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖామంత్రి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్ తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఆస్పత్రిని విస్తరించాలని కోరినట్లు తెలిపారు.

బీసీల సమస్యలు పరిష్కరించాలి

దామరచర్ల, జనవరి 6: బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడి జీడయ్యయాదవ్ శనివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖామంత్రి జోగు రామన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు వడిత్యా శివనాయక్, రాంబాబు, భూక్యా రమేష్, మహేష్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు చర్యలు



భూశుద్ధీకరణపై తహసీల్దార్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

మునుగోడు, జనవరి 6: ప్రభుత్వం ఉద్దేశం ప్రకారం పారదర్శకత పాలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. మునుగోడు తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరుపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ నిర్దేశించిన ప్రకారం భూమి రికార్డుల శుద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి రైతులకు డిజిటల్ పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అప్పులబాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందన్నారు. నిజమైన బాధిత కుటుంబాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ వెంట మునుగోడు తహసీల్దార్ ప్రమీల, జె.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రాజావిక్రమార్కుడు, ఆర్‌ఐ ప్రదీప్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సబ్‌సెంటర్, పశువైద్యశాల తనిఖీ

చండూరు: మండలంలోని గట్టుప్పల గ్రామంలోని పీహెచ్‌సీ సబ్‌సెంటర్, పశు వైద్యశాలను శనివారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ తనిఖీ చేశారు. మొదట పశు వైద్యశాల తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ ఉన్న పశువైద్యాధికారి బాలకృష్ణను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న టీకాలకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట పీహెచ్‌సీ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ నామని జగన్నాధంతో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.



చండూరులో మందుల తనిఖీ

ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నల్లగొండ విద్య, జనవరి 6: జిల్లా కేంద్రంలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ పొట్టెపాక నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జాతీయవాద సైద్ధాంతిక పోరాటంలో ఏచూరి శ్రీనివాస్ చేసిన మొదటి బలిదానపు, ఉద్యమాల పురిటిగడ్డ అయిన నీలగిరిలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి ఎంపిక చేయబడిన కార్యకర్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగ, నిరుద్యోగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ఈ సభలో రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గీత, ఝాన్సీరాణి, జోనల్ ఇన్‌చార్జి మల్లెపల్లి నవీన్‌కుమార్, నాయకులు సిద్ధోజు భవానీప్రసాద్, వెంకటేశ్, ప్రశాంత్, సాయికుమార్, మధు, ప్రవీణ్‌కుమార్, నరేష్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్
ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగావకాశాలు : కోమటిరెడ్డి



జాబ్‌మేళాలో పాల్గొన్న అభ్యర్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 6: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యంపై ఆసక్తిని పెంపొందించుకొని ఉన్నతంగా రాణించేందుకు కష్టపడి సాధన చేయాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్ అన్నారు. టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సహకారంతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేపీఎం జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాకు ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు, యువతకు, పేదలకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ప్రతీక్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అద్భుతమని అన్నారు. ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు ఎంతోమంది పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం కృషి చేస్తున్నామన్నారు. పేద విద్యార్థుల కోసం రూ.కోట్లు ఖర్చు చేసి బాలుర జూనియర్ కళాశాలను తీర్చిదిద్దామని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఇలాంటి జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫౌండేషన్ చైర్మన్ ఎంవీ గోనారెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలను, వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ జాబ్‌మేళాలో 600 మంది పాల్గొనగా 220 మంది ఎంపిక చేశారు. ఎంపికైన వారిని ఈ నెల 8వ తేదీన హైదరాబాద్‌కు పంపించి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఐఈవో హనుమంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, నరేందర్‌కుమార్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డి, అధ్యాపకులు ఇస్మాయిల్, యాదగిరి, యాదయ్య, అన్సారీ, కొండల్, టాటా స్ట్రైవ్ ప్రతినిధులు సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మూడు జిల్లాల గ్రంథాలయాల చైర్మన్లను సన్మానిస్తున్న దృశ్యం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

నల్లగొండ విద్య, జనవరి 6: ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని మూడు జిల్లాల గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేకల భద్రాద్రి, నిమ్మల శ్రీనివాస్, జడల అమరేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల సమీక్ష సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఉద్యోగుల వేతనాలు ట్రెజరీ ద్వారా చెల్లించడం హెల్త్ కార్డులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అన్ని సౌకర్యాల కల్పనకు తమవంతుగా ప్రభుత్వంతో మాట్లాడి మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం గ్రంథాలయంలో బయోమెట్రిక్‌ను ప్రారంభించారు. ఉద్యోగులు సమయపాలన చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శులు బాలమ్మ, శుక్లాదేవి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు, జిల్లా అధ్యక్షుడు ఎల్‌ఎన్.రెడ్డి, శ్రవణ్‌కుమార్, సుమతి, కట్టా నాగయ్య, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా బీసీలు ముందుకు సాగాలి

నల్లగొండఅర్బన్, జనవరి 6: రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలని బీసీ ఐక్య వేదిక వ్యవస్థాపకులు సోమగాని శంకర్‌గౌడ్, పల్లెబోయిన కాశిరాం, చొల్లేటి ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బీసీ ఐక్యవేదిక కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజకీయంగా బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీ జనాభాకనుగుణంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడం లేదని ఆరోపించారు. బీసీలందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు బీసీ ఐక్యవేదికను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. బీసీలందరినీ ఏకతాటిపైకి తెచ్చి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్యాధికారం సాధించుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని, ఓట్లు బీసీలవి, అధికారం మాత్రం దొరలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. దొరలను గద్దె దింపటమే లక్ష్యంగా బీసీ ఐక్య వేదిక పనిచేస్తుందని స్పష్టం చేశారు. సంక్రాంతి తర్వాత జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో బీసీ ఐక్య వేదిక సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో బీసీ ఐక్యవేదిక నాయకులు రాచకొండ గిరి, సురిగి మారయ్య, చీర పంకజ్, వెంకట్‌నర్సయ్య పాల్గొన్నారు.



బీసీ ఐక్యవేదిక కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇన్ఫర్మేషన్ పాయింట్

11న స్వచ్ఛసర్వేక్షణ్ బృందం రాక

రామగిరి, జనవరి 6: ఈ నెల 11వ తేదీన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం జిల్లా కేంద్రానికి రానున్నట్లు మునిసిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రత, అభివృద్ధి వంటి అంశాలపై ఈ బృందం సభ్యులు పరిశీలించనున్నట్లు తెలిపారు.

రేపు విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్

నల్లగొండ విద్య, జనవరి 6: ప్రతి నెలా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన కనగల్ మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఎస్ఈ పి.కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

గ్రంథాలయ ఉద్యోగుల అధ్యక్షుడిగా ఎల్‌ఎన్.రెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 6: జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల అధ్యక్షుడిగా సీహెచ్. ఎల్‌ఎన్.రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా జాన్ నిశాంతం, కార్యదర్శిగా ఎంఎస్. శ్రవణ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా సుబ్బలక్ష్మి, ట్రెజరర్‌గా నిర్మలాదేవి, పబ్లిసిటి కార్యదర్శిగా కట్టా నాగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కిశోర్, సభ్యులుగా రుకోధర్, రాజ్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు రేకల భద్రాద్రి, అమరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శులు బాలమ్మ, శుక్లాదేవి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

20న ఉమ్మడి జిల్లా నియోగి బ్రాహ్మణుల సమావేశం

నల్లగొండకల్చరల్, జనవరి 6: ఉమ్మడి నల్లగొండ జిల్లా నియోగి బ్రాహ్మణుల రాజకీయ వేదిక సమావేశం 20వ తేదీన నల్లగొండలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాంప్రసాద్‌రావు, జిల్లా అధ్యక్షుడు చకిలం వేణుగోపాల్‌రావు తెలిపారు. శనివారం నల్లగొండలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో కరణాలుగా పిలవబడుతున్న నియోగి బ్రాహ్మణులు ఆస్తులు కోల్పోయి ఇప్పటికీ పరిస్థితుల్లో ఇమడలేక సతమతమవుతున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో నాయకులు చకిలం అనిల్‌కుమార్, పాండురంగారావు, భద్రం రాజు, ప్రసాద్, సంధ్యారాణి, హన్మంతరావు, సంతోష్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం



● యాదాద్రి


ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1.00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం** :4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● సాగర్

నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం: 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 539.00 (అడుగులు)
(186.24 టీఎంసీలు)

నీటి విడుదల
ఎడమ కాల్వ : 7299 క్యూసెక్కులు
కుడి కాల్వ : 9394 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం: నిల్
ఎస్ఎల్‌బీసీ : 2146 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్ : నిల్
అవుట్ ఫ్లో : 18970 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం: 869.40అడుగులు




● మూసీ

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 641.31 అడుగులు
ఇన్‌ఫ్లో : 30 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 670 క్యూసెక్కులు



● పులిచింతల

పూర్తిస్థాయి నిల్వ: 45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.03 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 1150 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 2004 క్యూసెక్కులు



● శాలిగౌరారం

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా, 17 అడుగులుగా నమోదైంది.

వ్యవసాయ యాంత్రీకరణకు..

నిధుల కొరత

- **ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విడుదల కాని రూ.14.4 కోట్ల నిధులు**
- **2017-18లో పథకం అమలు కాని దుస్థితి**
- **ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా స్పష్టత కరువు**
- **దరఖాస్తులతోనే పడకేసిన పథకం**

నల్లగొండ, యాదాద్రి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : వ్యవసాయ యాంత్రీకరణకు 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంత వరకు నిధులు విడుదల కాలేదు. మొదటి విడత మంజూరైన యాంత్రీకరణ నిధులు పూర్తిగా గులాబీ నేతలే ట్రాక్టర్ల రూపంలో దక్కించుకున్నారన్న ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. సబ్సిడీలు ఆసాంతం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటాయించడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఇక రెండో విడతకు సంబంధించి ఇప్పటి వరకూ స్పష్టత కరువైంది. రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. కలెక్టర్‌కు పూర్తి బాధ్యతలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో సమస్యలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి దశ అర్హులైన రైతులకు దక్కకపోవడంతో రెండో దశపై అనుమానాలు అప్పుడే వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడానికి వెనకాడుతుంది. రెండో విడతలో దాదాపు 150 ట్రాక్టర్ల వరకు అర్హులైన రైతాంగానికి సబ్సిడీ రూపంలో మంజూరు చేయాల్సి వచ్చింది. వీటితో పాటు వరికోత మిషన్లు, ఇంకా ఇతర ఆధునిక యంత్రాలను ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ ప్రతిపాదనలు సిద్ధం కాలేదు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్ నుంచి ఎలాంటి గైడ్‌లెన్స్ కూడా రానట్టు తెలుస్తోంది.

సర్కారు ఉద్దెర బేరంతో...

తెలంగాణ ప్రభుత్వం ట్రాక్టర్ల కంపెనీలతో ఉద్దెర బేరం ఆడుతుండటంతో ఆయా కంపెనీలు కూడా ముందుకు రావడం లేదు. మొదటి విడతలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.9 కోట్ల వరకు ఆయా కంపెనీలకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకూ అవి చెల్లించనట్టు తెలుస్తోంది. ఇక రెండో విడత కూడా ఇదే పరిస్థితి ఉండటంతో కంపెనీలు వెనకడుగు వేస్తున్నాయి. తర్వాత డబ్బులు చెల్లిస్తాం, ముందుగా ట్రాక్టర్లు రైతులకు ఇవ్వాలంటూ ప్రభుత్వం సూచిస్తుండటంతో ఏ కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. దీంతో వ్యవసాయ యాంత్రీకరణ పథకం వెనకడుగు వేస్తోంది. 2016-17కు సంబంధించి గతేడాది ఏప్రిల్‌లో యాంత్రీకరణ పథకాన్ని అమలు చేశారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక 2017-18కు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత లేదు. మళ్లీ వచ్చే మార్చిలో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. అయితే మొదటి విడత చివరి దశలో గులాబీ నేతలకు సబ్సిడీ అంటగంటిన ప్రభుత్వం ఈసారి అసలు ఆ పథకం ఊసే ఎత్తడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రూ.14.94 కోట్లను విడుదల చేయాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ఈ పథకాన్ని గ్రౌండింగ్ చేయలేకపోయారు.

యాదాద్రి జిల్లాలో రూ.2.62 కోట్ల బకాయిలు

యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు హెక్టార్లలోపు వ్యవసాయ భూములుగల రైతులు దాదాపు 1,33,770 మంది ఉన్నారు. గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నార్మల్ స్టేట్‌ప్లాన్ కింద ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాలను సమకూర్చడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. గత ఏడాది యాదాద్రి భువనగిరి జిల్లాలో 98 మంది రైతులను వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఎంపిక చేసిన ప్రభుత్వం రూ.3.92 కోట్లు రాయితీ కింద కేటాయించింది. కానీ ఇందులో కేవలం రూ.1.30 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసింది. అయితే లబ్ధిదారుల ఎంపిక, ప్రభుత్వ ఆదేశాల మేరకు ట్రాక్టర్ల డీలర్ల వద్ద అధికారులు 98 మంది లబ్ధిదారులకు రాయితీపై ట్రాక్టర్లను పంపిణీ చేయించారు. అయితే దాదాపు ట్రాక్టర్లు పంపిణీచేసి ఏడాదిన్నర కావస్తున్నా ప్రభుత్వం నుంచి రావల్సిన రూ.2.62 కోట్లు విడుదల కాక డీలర్లు లబోదిబో అంటున్నారు.



రైతులకు ఈ ట్రాక్టర్లు అందేదెప్పుడో...?

దరఖాస్తుల స్థాయిలోనే పథకం

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో గత ఏడాది పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయని ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి యాదాద్రి జిల్లాకు 85 యూనిట్లకు మంజూరు చేసింది. ఇందుకోసం రాయితీకి రూ.3.38 కోట్లు కేటాయించింది. దీంతో జిల్లాలో యాంత్రీకరణ పథకంలో రాయితీలపై ట్రాక్టర్ల కోసం దాదాపు వెయ్యికిపైగా దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఖరీఫ్ సీజన్ ముగిసిపోయి.. రబీ పనులు చివరి దశకు వచ్చినా నిధులు మాత్రం విడుదల చేయలేదు. దీంతో అధికారులు కూడా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టలేదు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రాయితీపై ట్రాక్టర్ల పంపిణీ ఈ విధంగా ఉండగా.. రైతులకు అవసరమైన స్ప్రింకర్లు, డ్రమ్‌సీడర్లపై ఎటువంటి సూచనలు లేవని అధికారులు అంటున్నారు.

రాజకీయ జోక్యం నివారణతోనే...

రాజకీయ జోక్యాన్ని పూర్తిగా నివారించినట్లయితే వ్యవసాయ యాంత్రీకరణ పథకం సక్రమంగా అమలయ్యే అవకాశాలుంటాయి. అయితే ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల్లో అనేక సిఫారసులు వచ్చాయి. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి పెద్దఎత్తున సిఫారసు లేఖలు రావడంతో వ్యవసాయ అధికారులు సైతం ఏం చేయలేని పరిస్థితి ఉంది. ఇకపోతే ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులన్నీ అటకెక్కినట్టు సమాచారం. నల్లగొండ జిల్లాలో దాదాపు వెయ్యి దరఖాస్తులు ఇప్పటికే వచ్చినట్టు సమాచారం. దరఖాస్తులు అయితే తీసుకున్నారు కానీ వాటిని స్ర్కూట్నీ చేసే పరిస్థితి కానీ, మంజూరు ఇచ్చే పరిస్థితి కానీ లేదు. మొదట మండల స్థాయిలో స్ర్కూట్నీ చేయాలంటే రాజకీయ నేతల జోక్యాన్ని సిఫారసు లేఖలను దూరంగా పెట్టాల్సి ఉంటుంది. కానీ మండల స్థాయి అధికారులు అధికార పార్టీ నాయకులకు గానీ, ఇతర నాయకులను గానీ కాదనే పరిస్థితి లేదు. పూర్తిగా అధికారులకే బాధ్యతలు ఇచ్చిన దాఖలాలు ఇప్పటికీ లేవు. దీంతో వ్యవసాయ యాంత్రీకరణ పథకం పలుమార్లు అభాసు పాలవుతోంది. ఇటు అధికారులు, అటు ప్రభుత్వం, ఇంకో వైపు రాజకీయ నేతలు భిన్నంగా వ్యవహరిస్తుండటంతో అర్హులైన రైతాంగానికి మొండి చెయ్యే ఎదురవుతోంది.

గుట్ట అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- **సీఎంవో భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు**
- **అభివృద్ధి పనుల పరిశీలన...**
- **వివిధ శాఖల అధికారులతో సమీక్షాసమావేశం**

యాదాద్రి టౌన్, జనవరి 6 : గట్టు ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సీఎంవో ప్రత్యేక కార్యదర్శి భూపాల్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావుతో కలిసి అభివృద్ధి పనులు పరిశీలించారు. పనుల పురోగతిని ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ రవీందర్‌రావు వివరించారు. దక్షిణ దిశలో రక్షణ గోడ పనులు త్వరితగతిన షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ముందుగా ముఖ మండపం, అంతర్ ప్రాకార పనులతో పాటు ఆలయ రాజగోపురాల , శిల్పి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ తూర్పు ఉత్తర రాజగోపురాలు జనవరి చివరి వారం కల్లా పూర్తవుతాయని, అంతర్ ప్రాకారం మొదటి దశ పనులు సంక్రాంతి వరకు పూర్తి చేయనున్నట్లు, అదేవిధంగా ముఖ మండపంలో భారీ కృష్ణ రాతి స్తంభాలతో బీముల ఏర్పాట్లు జరుగుతున్నాయని, త్వరలోనే ముఖ మండపం, రాతి స్లాబ్ పనులు చేపడుతామని వైటీడీఏ స్థపతి అడ్వయిజర్ సుందరరాజన్ వివరించారు. భక్తులకు విక్రయించే లడ్డూ, పులిహోర మహా ప్రసాదాల నిర్మాణం, గర్భాలయంపై ఆర్‌సీసీ స్లాబ్ పనులు వేగంగా చేయాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులకు సూచించారు. శివాలయం పనులు మరింత వేగంగా చేయాలని వ్రత మండపం, నీటి సంపు నిర్మాణాలు అనుకున్న సమయానికి పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొండపైన విష్ణు పుష్కరిణిని అవసరం మేరకు అభివృద్ధి చేయాలని సూచించారు. అదేవిధంగా పెద్ద గుట్టపై టెంపుల్ సిటీ లే అవుట్, గిరి ప్రదక్షిణ పనులు పరిశీలించారు. పెద్దగుట్టపై నిర్మాణంలో ఉన్న రెండు అప్రోచ్ రహదారులు, పాత గుట్ట ఆలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న రహదారి పనులు, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, అండర్‌గ్రౌండ్ విద్యుద్దీకరణ, 10లక్షల లీటర్ల ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు పనులు పరిశీలించి పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం ఆలయ ఘాట్‌రోడ్డులోని హరితకాటేజ్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. సమీక్షలో సీఎం పర్యటన అనంతరం జరిగిన అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.



సమీక్షా సమావేశంలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న సీఎంవో భూపాల్‌రెడ్డి

సీఎం ఆశించినంత రీతిలో పనుల పురోగతి కనిపించడం లేదని అసహనం వ్యక్తంచేశారు. ఆర్‌సీసీ పనుల పురోగతిలో వేగం పెంచాలని , షెడ్యూల్ ప్రకారం రక్షణ గోడ పనులు పూర్తి చేయాలని సమన్వయంతో పనుల పూర్తికి కృషి చేయాలని, జాప్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఆయన బాలాలయంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ రవీందర్‌రావు, వైటీడీఏ స్థపతి అడ్వయిజర్ సుందరరాజన్, స్థపతి ఆనందచారి వేలు, యాదాద్రి మాస్టర్ ప్లాన్ రూపకర్త ఆనందసాయి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బాలస్వామి, ఈఈ వసంత నాయక్, డీఈలు వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, శంకరయ్య, ఆర్కిటెక్‌లు మధు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, డిప్యూటీ స్థపతులు మోతీలాల్, మోగ్లీ, రఘువీర్, గణేషన్, ఆలయ పేష్కార్ దోర్బల భాస్కరశర్మ, దేవస్థాన ఇంజనీర్లు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి





గీతాలాపన చేస్తున్న సాయికామాక్షిమౌనిక

అలరించిన శాస్త్రీయ సంగీతం

నల్లగొండ కల్చరల్, జనవరి 6 : సద్గురు త్యాగరాజ స్వామివారి 170వ ఆరాధన ఉత్సవాలు, శాస్త్రీయ సంగీత సభ కార్యక్రమాలు శనివారం రాత్రి నల్లగొండలోని పద్మవంశీ టవర్స్, రామాలయంలో ఘనంగా జరిగాయి. నల్లగొండ ఆర్డీవో వెంకటాచారి ముఖ్యఅతిథిగా హాజరై ఆరాధనోత్సవాలను, శాస్త్రీయ సంగీత కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగరాజు ఉత్సవాలను, శాస్త్రీయ సంగీత సభను నల్లగొండలో నిర్వహించడం అభినందనీయమన్నారు. సంగీతాభిమానులు జిల్లాలో చాలామంది ఉన్నారని, వారి ఆసక్తి మేరకు ఇలాంటి విభావరిని నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం కర్నూలుకు చెందిన కుమారి టి.సాయికామాక్షిమౌనిక గానం చేశారు. సాయికుమార్ వయోలిన్, బాలసుబ్రహ్మణ్యం మృదంగ సహకారం అందించారు. అంతకుముందే త్యాగరాజ పంచరత్న కీర్తనగానాన్ని ఎన్‌సి పద్మ, కుమారి కె.శృతి ఆలపించారు. జగదానందకారకా, సాధించెనే, కనకన రుచిరా, ఎందరో మహానుభావులు.. వంటి కీర్తనలు ప్రజలను అలరించారు. కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి సింగరాచార్య, డి.అమరేందర్‌రావు, నిర్వాహకులు ఎం.పురుషోత్తమాచార్య, ఎం.రాజారావు, జనార్ధనాచారి, రఘు, డాక్టర్ లేఖానందస్వామి, రవికుమార్, జయప్రకాష్, సరస్వతి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

నగర సంకీర్తన..

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా త్యాగరాజ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సావర్కర్‌నగర్‌లోని స్వర్గీయ అప్పలాచార్య గృహం నుంచి రామాలయం వరకు స్వామివారి పటంతో నగర సంకీర్తనను నిర్వహించారు. అనంతరం రామాలయంలో సంకీర్తనాగానం చేశారు. కార్యక్రమంలో శ్రీమాన్ పరాంకుశ నృసింహభట్టార్, ఆలయ చైర్‌పర్సన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ముడుంబై వినోద్‌కుమారాచార్యులు, లక్ష్మీనాథ్, జనార్ధనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టు జాతర జిల్లా పండుగ

- ఆర్డీవో, డీఎస్పీలు ఉత్సవ సమన్వయకర్తలు
- పారిశుధ్యం, బందోబస్తుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కలెక్టర్ గౌరవ్ ఉప్పల్
- జాతర ఏర్పాట్లపై సమీక్ష



బారికేడ్లు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశంపై సూచనలిస్తున్న జేసీ నారాయణరెడ్డి

నార్కట్‌పల్లి, జనవరి 6 : చెర్వుగట్టు జాతర జిల్లా పండుగ లాంటిదని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, దేవస్థాన సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతమయ్యేలా కృషి చేయాలన్నారు. ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై శనివారం చెర్వుగట్టులో ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ ఆర్డీవో, డీఎస్పీ ఉత్సవ సమన్వయకర్తలుగా ఉంటారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా పలు సూచనలు చేశారు. పోలీస్, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్య శాఖల సేవలు ప్రధానమని పేర్కొన్నారు. రద్దీని అంచనా వేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా నియంత్రించడంలో పోలీసు శాఖ తోడ్పాటుతో చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నిత్యం సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. గుట్ట కింద, పైన అంబులెన్స్‌లు, ఆరోగ్య సిబ్బంది తక్షణ ఔషధాలతో శిబిరాలు నిర్వహించేలా డీఎంహెచ్‌వోను ఆదేశించారు. జాతర జరిగే ప్రదేశాన్ని మొత్తం 8 జోన్లుగా విభజించి ప్రతి జోన్‌కు ముగ్గురు చొప్పున షిఫ్టులవారీగా బాధ్యతలు నిర్వహించేలా 24 మంది ఈవోపీ ఆర్డీ స్థాయి అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించామని, అదేవిధంగా 45 మంది సూపర్‌వైజర్లు, 240 మంది స్వీపర్లు పారిశుధ్య పనులు నిర్వహిస్తారని డీపీవో వివరించారు. ఎస్పీ డీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలను భక్తులు మెచ్చేలా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని, నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం కల్యాణమండపం, మెట్ల మార్గం, కోనేరు, పార్కింగ్ ప్రదేశాలను ఎస్పీ, జేసీ నారాయణరెడ్డి పరిశీలించారు. సమావేశంలో ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, సర్పంచ్ మల్గరమణ బాలకృష్ణ, దేవస్థాన చైర్మన్ నల్ల వెంకన్న, ఏసీ సులోచన, ఈవో సైకం అంజనారెడ్డి, ఎంపీడీవో గుర్రం సురేశ్, తహసీల్దార్ పోలా విజయలక్ష్మి, ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎస్పీ, శ్రీనివాసరావు, జేసీ నారాయణరెడ్డి

ఘనంగా ముగ్గురు రాజుల మహోత్సవం





ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న బిషప్ ఘనగోవింద జోజి, చిన్నారుల నృత్యం

కేతేపల్లి, జనవరి 6 : స్థానిక జపమాల మాత చర్చిలో ముగ్గురు రాజుల పండుగ రెండో రోజు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల చర్చిలకు చెందిన విచారణ గురువులు, మతకన్యలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రార్థనలు నల్లగొండ జిల్లా బిషప్ ఘనగోవింద జోజి ఆధ్వర్యంలో సాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముగ్గురు రాజుల మహోత్సవానికి క్రైస్తవంలో ప్రత్యేకత ఉందన్నారు. పరుల కోసం పుట్టిన ఏకైక దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు ప్రేమానుభూతిని ప్రతి క్రైస్తవుడు ఆస్వాదించాలన్నారు. అట్టడుగున ఉన్నవారిని అభివృద్ధిలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు. ప్రజల కోసం రక్తాన్ని చిందించిన ఏసు ప్రభువు లోకరక్షకుడని, ఆయన మార్గంలో పయనించాలన్నారు. స్థానిక చర్చి ఫాదర్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ కాల్వ శౌరయ్య, చర్చి కమిటీ ప్రతినిధులు పి.రవి, బి.లూబెత్, ఎ.రాయప్ప, బి.ఆల్‌బెత్, పి.కస్పరాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ముగ్గురు రాజుల మహోత్సవం సందర్భంగా చర్చిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏసుక్రీస్తు పశువుల పాకలో జన్మించడాన్ని సూచిస్తూ ఆకాశంలో నక్షత్రాలు కనిపించే వృత్తాంతాన్ని తెలియజెప్పే నృత్య నాటకాన్ని చిన్నారులు ప్రదర్శించారు. యువతీ, యువకులు భక్తి గీతాలతో ఆకట్టుకున్నారు. స్థానిక డీపాల్ స్కూల్ విద్యార్థి పేరిణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక చర్చి చుట్టూ తిరుణాళ్లలో రకరకాల దుకాణాలు వెలిశాయి. పిల్లల ఆటవస్తువులు, మహిళల అలంకరణ సామగ్రి, తినుబండారాలు తదితర దుకాణాలతో చర్చి పరిసరాలు నిండిపోయాయి. కేతేపల్లి పరిసర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో దుకాణాల్లో శనివారం రాత్రి వరకు సందడి ఏర్పడింది.



ఏర్పాట్ల గురించి తెలుసుకుంటున్న జేసీ

పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి : జేసీ

నల్లగొండ స్పోర్ట్స్, జనవరి 6: జిల్లా కేంద్రంలో ఈనెల 9నుంచి 13 వరకు నిర్వహించే జాతీయస్థాయి 63వ పాఠశాలల 17, 14సంవత్సరాల బాలబాలికల ఫెన్సింగ్ టోర్నమెంటును పకడ్బందీగా నిర్వహించాలని జేసీ నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డాన్‌బోస్కో, ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాళ్లలో ఏర్పాటు చేయనున్న పోటీల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత కమిటీలను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో చైతన్య జైని, పోలీసు, వైద్యశాఖ, విద్యుత్, పౌర సరఫరాలు, క్రీడల విభాగం శాఖల అధికారులు, డీవైఎస్‌వో మక్బూల్ అహ్మద్, ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, జె.పుల్లయ్య, టి.కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సాజిద్‌అలీ, డాన్‌బోస్కో ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి పాల్గొన్నారు.

అలరించిన ఖవ్వాలి





ఖవ్వాలికి హాజరైన ప్రజలు, ఖవ్వాలిలో గానాలాపన చేస్తున్న కళాకారులు

నల్లగొండ కల్చరల్, జనవరి 6 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ లతీఫుల్లాషా ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో భాగంగా గుట్ట మెట్ల వద్ద శనివారం నిర్వహించిన ఖవ్వాలి అలరించింది. హైదరాబాద్‌కు చెందిన హీనా రంగేలి, సుఫీ అలీజావిద్ కళాకారుల బృందం పాడిన భక్తి పాటలు హాజరైన ఆదివారం తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ముతవల్లులు సయ్యద్ బషరుల్లా ఖాద్రి, జమాల్‌ఖాద్రి, సమిఉల్లా ఖాద్రి ఖవ్వాలిని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో అవేద్ ఖాద్రి, ఉబేద్ ఖాద్రి పాల్గొన్నారు. డోలక్ నజీర్‌ఖాన్, యూసుఫ్, షోయ బ్, హార్మోనియం కాలేబాయి, సాజిద్, తబలా సాగర్, పవన్ సహకారం అందించారు.